

2లో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 12, ఆగస్టు 2026 16 పేజీలు



వైద్య సేవల్లో నాణ్యత పెంచాలి

2లో

సుల్తానాబాద్ సీహెచ్‌సీపై కలెక్టర్ సమీక్ష

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలు, సిబ్బంది విధుల నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై మంగళవారం సమీక్షిత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

కౌన్సిల్ సమావేశంపై సోయి లేదా..?

మూడు నెలలైనా కౌన్సిల్ సమావేశం లేదు

ప్రజా సమస్యలపై చర్చించేందుకు భయమెందుకు?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థలో గత మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించక పోవడంపై కరీంనగర్ మాజీ మేయర్, ప్రస్తుత కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళ వారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మున్సి పాలిటీల్లో పాలనా వ్యవహారాల నిర్వహణకు సంబం ధించిన 2021 నిబంధనల ప్రకారం కనీసం ప్రతి నెలా ఒకసారి కౌన్సి ల్ సమావేశం నిర్వ హించి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మున్సి పల్ వ్యవహారా లపై చర్చించాల్సి ఉందని పేర్కొన్నారు.



2లో

సుర్రు మంటున్న సన్న బియ్యం

2లో

కిలో రూ. 80 కి చేరిన బియ్యం

పరుగులు తీస్తున్న ధర, పట్టని ప్రభుత్వం

సామాన్యుల జేబుకు చిల్లులు

తగ్గిన దిగుబడితో ధర మరింత పెరిగే అవకాశం

ఆందోళన చెందుతున్న ప్రజలు



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ధరల పెరుగుదల సామాన్యుల నడ్డి విరుస్తుంది. నిత్యవసర వస్తువులపై ధరల పిడుగు పడడంతో ప్రజల జీవనం ఇబ్బందిగా మారింది. భారమైన ధరలతో సామాన్యులకు తిప్పలు తప్పడం లేదు. ఒకవైపు నిత్యవసర వస్తువులైన నూనె, పంచదార, కందిపప్పు, చింతపండు తదితర ధరలు ప్రజలకు అందుబాటు లో లేకుండా పోయాయి. మరోవైపు కూరగాయల పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు కూడా విపరీతంగా పెరిగిన సంగతి తెలిసిందే. ఇప్పటికే భారమైన ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజానీకానికి సన్న బియ్యం ధరలు కూడా పెరగడంతో బెంబేలెత్తుతున్నారు. 25 కేజీల సన్న బియ్యం రూ. 19 వందలకు చేరింది. కిలో సన్న బియ్యం 80 నుంచి 85 రూపాయల ధర పలుకుతుంది.

ఆర్థిక ఆరోపణలు.. సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

ఆర్థిక ఆరోపణలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష కొరడా

ప్రాథమిక విచారణలో విధుల పట్ల నిర్లక్ష్యం గుర్తింపు

శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్

మంథని, ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.ఎన్. జయప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కొరడా ఝుళిపించారు. ఆరోపణలపై ప్రాథమిక విచారణ నిర్వహించిన అనంతరం ఆయనను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాఖా పరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగు తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



2లో

కౌన్సిల్ సమావేశం పై సోయి లేదా..?

మూడు నెలలైనా కౌన్సిల్ సమావేశం లేదు

ప్రజా సమస్యలపై చర్చించేందుకు భయమెందుకు?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థలో గత మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించక పోవడంపై కరీంనగర్ మాజీ మేయర్, ప్రస్తుత కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళ వారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మున్సి పాలిటీల్లో పాలనా వ్యవహారాల నిర్వహణకు సంబంధించిన 2021 నిబంధనల ప్రకారం కనీసం ప్రతి నెలా ఒకసారి కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మున్సిపల్ వ్యవహారా లపై చర్చించాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే కరీంనగర్ నగరపాలక సంస్థలో వరుసగా మూడు నెలలుగా సమావేశాలు నిర్వహించకపోవడం ప్రజాస్వామ్య పాలనా విధానానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని తాను పలుమార్లు మౌఖికంగా కోరినప్పటికీ సంబంధిత



అధికారులు స్పందించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కౌన్సిల్‌ను ఎందుకు నిర్వహించడం లేదంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. కౌన్సిల్ సమావే శాలు సక్రమంగా నిర్వహించకపోతే ప్రజా సమస్యలను అధికారికంగా చర్చించే వేదిక లేకుండా పోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గద ర్శకాల ప్రకారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించడంతో పాటు, సమావేశాలకు సంబంధించిన నివేదికలు, కంప్లయన్స్‌ను సంబంధిత అధికా రులకు సమర్పించాల్సి ఉంటుందని ఆయన గుర్తుచేశారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కౌన్సిల్ సమావేశాల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ఉల్లంఘన జరిగిందని తేలితే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు ప్రజా సమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించడానికి అవకాశం కల్పించాలి. మున్సి పల్ పాలన పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా సాగాలి. నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంపై ప్రభుత్వానికి, కరీం నగర్ జిల్లా కలెక్టర్, సిడిఎంఎ అధికారులకు ఆయన ఫిర్యాదు చేశారు.

ఆర్థిక ఆరోపణలు..

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

మంథని మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ చర్యలు

ప్రాథమిక విచారణలో విధుల పట్ల నిర్లక్ష్యం గుర్తింపు

శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్

మంథని, ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.ఎన్. జయప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కొరడా ఝుళిపించారు. ఆరోపణలపై ప్రాథమిక విచారణ నిర్వహించిన అనంతరం ఆయనను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



ప్రత్యేక సమావేశంలో ఫిర్యాదులు

ఈ నెల 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్ర తినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్ జయప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన అధికారులు ప్రాథమికంగా విచారణ చేపట్టారు.

నిర్లక్ష్యంగా విధుల నిర్వహణ

ప్రాథమిక విచారణలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభావం లోపించడం, ప్రభుత్వ ఉద్యోగికి తగని ప్రవర్తన వంటి అంశాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ చర్యలు తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా) నిబంధనలు -1964 లోని రూల్ 3(1), 3(2)కు విరుద్ధంగా ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

శాఖాపరమైన విచారణ

ఆరోపణలపై పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ చేపట్టనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్-1991లోని రూల్ 20 ప్రకారం తదుపరి చర్యలు కొనసాగుతాయని తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు సీసీఏ రూల్స్-1991లోని రూల్ 8(1) ప్రకారం జయప్రకాశ్‌ను తక్షణమే సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రధాన కార్యాలయం వీడొద్దు

సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని అధికారులు ఆదేశించారు. నిబంధనల మేరకు సస్పెన్షన్ కాలంలో జీవనాధార భత్యంతో పాటు డీఏ, ఇతర పరిహార భత్యాలు చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పారదర్శకంగా విధులు నిర్వహించాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అను గుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుం డా సత్వరమే పరిష్క రించాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైద్య సేవల్లో నాణ్యత పెంచాలి

సుల్తానాబాద్ సీహెచ్‌సీపై కలెక్టర్ సమీక్ష

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలు, సిబ్బంది విధుల నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై మంగళవారం సమీక్షిత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సమయపాలన తప్పనిసరి

ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, ఇతర సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరవుతున్నారా? విధులకు సంబంధించి తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారా? అనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్యం అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

దంత వైద్యంపై ప్రత్యేక దృష్టి

సీహెచ్‌సీలోని డెంటల్ విభాగంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన నూతన విధానాలను ప్రారంభించి ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సదుపాయాలను ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చూడాలని పేర్కొన్నారు.

పరిశుభ్రతకు పెద్దపీట

ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రి భవనం, వివిధ వైద్య విభాగాలు, పరిసర ప్రాంతాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోగులు, వారి సహాయకులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

దుకాణాల అద్దెల పెంపు

ఆసుపత్రి షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణపైనా కలెక్టర్ సమీక్షించారు. కాంప్లెక్స్‌లోని దుకాణాల అద్దెలను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెంచిన అద్దెకు సంబంధించిన నోటీసులను వారం రోజుల్లోగా జారీ చేయాలని సూచించారు. పెంచిన అద్దె మొత్తాన్ని వ్యాపారులు చెల్లించని పక్షంలో నిబంధనల ప్రకారం టర్మినేషన్ నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నిరంతరం పర్యవేక్షించాలి

సీహెచ్‌సీలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైన వైద్య సదుపాయాలు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్యం అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుర్రు మంటున్న సన్న బియ్యం

మొదటిపేజీ తరువాయి

ఎలా కొనుగోలు చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సన్న బియ్యం కొనాలంటే సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. రోజు కూలికి వెళ్లి వచ్చే కూలీల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారయింది. సన్న బియ్యం ధర సుర్రు మంటుండడంతో సామాన్యులకు ఏమి పాలు పోవడం లేదు. మార్కెట్లో కొంతకాలంగా నిలకడ లేకుండా పెరుగుతున్న ధరలు ఒక్కసారిగా గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దిగుబడి తగ్గడంతో డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయి. తీవ్ర వర్షా భావ పరిస్థితుల నేపథ్యం లో నీటి లభ్యత తగ్గింది. వరి పంట సాగు చేసే ఎకరాల సంఖ్య కూడా తగ్గిపోయింది. ధాన్యం దిగుబడి తగ్గడంతో మార్కెట్లో సన్నధాన్యానికి తీవ్ర కొరత ఏర్పడింది. ప్రజల అవసరాలకు సరిపడా బియ్యం అందుబా టులో లేకపోవడమే ధరల పెరుగుదలకు కారణంగా చెప్పవచ్చు. పరిస్థితు లను అదునుగా చేసుకొని కొందరు దళారులు, రైస్ మిల్లర్లు క్షేత్రస్థాయిలో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతే కాకుండా ఆ యా ప్రాంతాల నుంచి పక్క రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి చేయడంతో సన్న బియ్యం ధర పెరగడానికి మరో కారణంగా చెబుతున్నారు. నాణ్యమైన పాత సన్న బియ్యం బిపిటి, జెఎస్ఆర్, హెచ్ఎంటి తదితర రకాల ధరలు పెరిగాయి. సూపర్ ఫైన్ క్వాలిటీ సన్న బియ్యం కిలో 80 నుంచి 85 రూపాయలకు చేరింది. పెరుగుతున్న ధరలను నియంత్రించకపోతే సామాన్యుల పరిస్థితి అధ్వానంగా తయారు కానుంది. ఈ విషయంలో ప్రభుత్వము, అధికారు లు చొరవ చూపాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో అధికారుల అంచనా మేరకు పంటల సాగు చేయలేదు. దీంతో వరి దిగుబడి తగ్గి సన్న బియ్యం ధరలు మరింత కొండెక్కనున్నాయి. భవిష్యత్తును తలుచుకొని ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ఒక్కటొక్కటిగా ధరలు పెరుగుతూ పోతుండడంతో భారం పడి జీవనం అగమ్య గోచరంగా తయారైంది.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త. : జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి గి తె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు . విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి వేడుకలకు అధికారులు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వేడుకల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆశపడి పెట్టుబడి పెట్టకండి.. మోసపోతే 1930కి కాల్ చేయండి

ఎన్‌టీపీసీ జ్యోతిక భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు
సైబర్ నేరాలపై అవగాహన
నకిలీ ట్రేడింగ్, డిజిటల్ అరెస్టుల పట్ల
అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

కష్టపడి సంపాదించిన రిటైర్మెంట్ డబ్బులను ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో నమ్మి మోసపోవద్దని రామగుండం సైబర్ క్రైమ్ ఎస్ఐలు రిటైర్డ్ ఉద్యోగులకు సూచించారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఖిసురక్షా కా తిరంగాఖి కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ జ్యోతిక భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ.. వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియాలో వచ్చే అధిక లాభాల ఆఫర్లను అస్సలు నమ్మవద్దన్నారు.నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు,



కేవైసీ అప్‌డేట్, పెన్షన్, పీఎఫ్, లాటరీలు, తక్కువ వడ్డీ రుణాలు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అపరిచితులు చెప్పే మాటలు విని తొందరపడి డబ్బులు ఇన్వెస్ట్ చేయొద్దని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటామని రిటైర్డ్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మారుతి, క్రాంతి, హెచ్‌డీఎఫ్‌సీ క్లస్టర్ హెడ్ జోస్ స్టీఫెన్, బ్యాంకు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు స్వామిరెడ్డి తీరు తగదు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల వివాదంపై స్పందించడానికి నిరాకరించడమే కాకుండా, స్వపక్ష ప్రభుత్వంపైనే తీవ్ర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు గూడూరి స్వామిరెడ్డి వైఖరిని నిరసిస్తూ రేపటి నుంచి దశలవారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు టియూడబ్ల్యూజే (ఐజెయు) ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్‌లు ప్రకటించారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు కేసీ క్యాంపులో కేటాయించిన ఇండ్ల స్థలాలపై స్వామిరెడ్డి కోర్టులో కేసు వేశారు. ఈ నేపథ్యంలో, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయన స్వగ్రామమైన ఇప్పల నర్సింగాపూర్‌లోని ఆయన గృహానికి వెళ్లి బొకే ఇచ్చి విజ్ఞప్తి చేశారు. అయితే, కేసును ఉపసంహరించుకోవడానికి ఆయన నిరాకరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గూడూరు స్వామిరెడ్డి స్పందిస్తూ... ఇదో చెత్త ప్రభుత్వం, ఈ ప్రభుత్వంతో పనులు అయ్యేది లేదు. పోయేది లేదు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రతినిధులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని రకాల ప్రయోజనాలు పొందిన స్వామిరెడ్డి, సొంత ప్రభుత్వంపైనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వచ్చాక తన సతీమణి గూడూరు రాజేశ్వరిని హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నామినేట్ చేయించుకోవడంతో పాటు, ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కోడలు గూడూరు అంజలిని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేయడంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబుతో పాటు మంత్రుల సహకారాన్ని ఆయన పూర్తిగా వాడుకున్నారని జర్నలిస్టులు గుర్తు చేశారు. సొంత పదవుల కోసం ప్రభుత్వాన్ని వాడుకుని, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో మాత్రం పట్టుదలకు పోతూ ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. బొకే ఇవ్వడానికి వెళ్లిన జర్నలిస్ట్ ప్రతినిధుల పట్ల ఆయన వ్యవహరించిన తీరుకు నిరసనగా రేపటి నుంచి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, కార్యదర్శి కామని రవీందర్‌లు ప్రకటించారు. కాగా, దీనిపై స్వామిరెడ్డిని వివరణ కోరగా... తాను గత ప్రభుత్వం పట్ల విమర్శలు చేశానే తప్ప తన ప్రభుత్వాన్ని విమర్శించలేదని, తనపై పార్టీ విచారణ జరిపితే తగిన వివరణ ఇచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, నంబీ భరణి కుమార్, కేదాసి శ్రీధర్, టేకుల సాగర్, ఎడ్ల కుమార్, నిమ్మటూరి సాయికృష్ణ, పబ్బ తిరుపతి, మచ్చిక చందు, గొపగాని మహేష్, రాజు, పోతరాజు సంపత్, నాగవెల్లి రాజు, ఫహీమ్, భారత రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సత్య చరిత్రను నమోదు చేసుకోవడమే భవిష్యత్ తరాలకు మార్గం

ఎస్ఈ బొంకూరు సుదర్శన్

పెద్దపల్లిలో ఘనంగా 'దళిత క్రైస్తవ గాయాలు' పుస్తక ఆవిష్కరణ



పెద్దపల్లి, ప్రభాతవార్త: సత్య చరిత్రను స్పష్టంగా నమోదు చేసుకోవడం ద్వారానే భవిష్యత్ తరాలకు వాస్తవాలను అందించవచ్చని ఎస్ఈ బొంకూరు సుదర్శన్ అభిప్రాయపడ్డారు. సోమవారం పెద్దపల్లి సీఎస్ఐ చర్చి ప్రాంతంలో పల్లె శాంతిరాజు రచించిన 'దళిత క్రైస్తవ గాయాలు' గ్రంథావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఈ బొంకూరు సుదర్శన్ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ దళిత క్రైస్తవుల జీవన పోరాటాలు, ఎదుర్కొంటున్న వివక్ష, సాధికారత అంశాలపై పరిశోధనాత్మకంగా పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. రచయిత పల్లె శాంతిరాజు మాట్లాడుతూ దళిత క్రైస్తవ సమాజ హక్కుల సాధనకు, చారిత్రక వాస్తవాలను సమాజానికి తెలియజెప్పేందుకే ఈ రచన చేశానని తెలిపారు. 1950 లో వచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ జీవో వల్ల జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఆగస్టు 10న బ్లాక్ డేగా పాటిస్తున్నట్లు వివరించారు. దళిత క్రైస్తవ అధ్యయనానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి రమేష్, పులిపాక అబ్రహాం, ప్రసాద్, నరేష్, రాంబాబు, అవినాష్, బాబు, గంగారాము, శ్యామ్, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాఠకులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డ్ సాధించిన సీనియర్ కరాటే యాదయ్యకు ఘన సన్మానం

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సీనియర్ కరాటే గ్రాండ్ మాస్టర్ సుంకరి యాదయ్య ఇటీవలే కట్టాస్ పోటీలో 66 సంవత్సరాల ప్రతి పని చాటి హైదరాబాద్ లో లెజెండ్ సర్టిఫికెట్ బంగారు పతకాన్ని సాధించారు. మంగళవారం జమ్మికుంట పద్మశాలి వీధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు, ప్రతినిధులు కేదారీశ్వర్ ఏ వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, తమ్మారావు, ప్రభాకర్ రావు, రమేష్, రామారావు, సంపత్ రావులు జ్ఞాపికను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ యాదయ్యకు ఇటువంటి పురస్కారం లభించడం శుభ సూచకమన్నారు. ఈ విధంగా ఎన్నో పేరు ప్రఖ్యాతలు సాధించాలని పండితులు హరికృష్ణ ఆచార్యులు ఆ భగవంతుని కోరారు. ఇటువంటి ప్రశంసాన్ని సాధించడం పట్ల ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

నేరాలు-దారుణాలు

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి రూ.5 వేల జరిమానా

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో సోమవారం సాయంత్రం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీలు నిర్వహించగా పట్టణానికి చెందిన రంగు హరీష్ అనే వ్యక్తి మద్యం సేవించి పట్టుబడితే అతని పై కేసు నమోదు చేసి మంగళవారం మెట్ పల్లి కోర్టులో హాజరుపరచగా, అతనికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్య రాజారాం రూ. 5 వేలు జరిమానా విధించినట్లు మెట్ పల్లి ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ స్థానిక విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

ఉరి వేసుకుని యువకుడు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం చికోడ్ గ్రామానికి చెందిన బొమ్మేన శ్రీశైలం (25) అను నతడు సోమవారం రాత్రి 10 గంటలకు ఇంట్లో ఉన్న దూలానికి ఉరివేసుకొని మృతి చెందినట్లు తల్లి తండ్రులు గుర్తించారు. మృతుని తండ్రి బొమ్మేన మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందనీ తెలిపారు.

ఘనంగా సెయింట్ క్లేర్ పండుగ వేడుకలు

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్‌టీపీసీ సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాలలో సెయింట్ క్లేర్ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ ఫాదర్ ఎ. డొమినిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు అందిస్తున్న విశిష్ట సేవలు, అంకితభావాన్ని పలువురు అభినందించారు.తెలుగు ఉపాధ్యాయులుగా సుదీర్ఘకాలం సేవలందించిన జ్యేష్ఠ సోలోమన్ రాజ్ 32 సంవత్సరాల సేవ అనంతరం, మాణిక్యాంబ 33 సంవత్సరాల సేవ అనంతరం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.విద్యార్థుల భవిష్యత్తుకు వారు అందించిన సేవలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొనియాడారు.విద్యార్థుల కోసం నిర్వహించిన నృత్య పోటీలు, తోలుబొమ్మల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభకు విశేష స్పందన లభించింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

న్యాయ శాస్త్రంలో రంగధామునిపల్లి వాసికి పీహెచ్‌డీ పట్టా

గొల్లపల్లి, ఆగస్టు 11 (ప్రభాతవార్త):



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లి గ్రామానికి చెందిన బర్ల మల్లేష్ యాదవ్ న్యాయ శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా అందుకు న్నారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా సేవలం దిస్తున్న ఆయన ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో ది రోల్ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అండర్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు.ప్రొఫెసర్ కే. పంత్ నాయక్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి, న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. మల్లేష్ యాదవ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ, నల్సార్ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు.న్యాయవాద వృత్తిలో కొనసాగుతూనే ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ సాధించడం పట్ల రంగధామునిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

- కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త:





కోరుట్ల పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో భాగంగా ఎస్పీ ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు.ప్రతి కేసులో దర్యాప్తును నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు.పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమ శిక్షణ, బాధ్యతా యుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని, స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థ అమలు, రాత్రి గస్తీ, నేరాల నియంత్రణ చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని, గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందు కు ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్ మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఎస్సై వెంట డిఎస్పి రాములు, ఎస్ఐలు శ్యామ్‌రాజ్, గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా తిరంగా ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనుప్ రావు ఆదేశానుసారం బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో కోరుట్ల



పట్టణంలో భారీ జాతీయ పతాకంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.అనూప్ రావు,ఐఎంఏ మహిళ విభాగం అధ్యక్షురాలు స్వీతి అనూప్‌రావు లు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత దేశంలో ప్రతి ఒక్కరు కుల మత తేడా లేకుండా స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారని ఈ కార్యక్రమంలో భాగంగానే కోరుట్ల పట్టణంలో విద్యార్థులతో ఈ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి కూడా స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. పట్టణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మత సామరస్యంగా జరుపుకునే పండుగ స్వతంత్ర దినోత్సవం అని చిన్న



పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులను తీసుకువచ్చిన స్కూల్ యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, జిల్లా కార్యదర్శి సూదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, గండె నవీన్, మాజీ కౌన్సిలర్ పెండం గణేష్, ఓం ప్రకాష్, బాల్క ప్రేమ్ సాగర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేశ్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు ధమ్మ సంతోష్, సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ తాళ్ళపెల్లి శ్రీనివాస్,నేమూరి విజయ్, ఉరుమండ్ల చరణ్, ఉరుమల్ల బ్రహ్మం, గుంటుక నాగరాజ్, ఇర్నాల్ స్వామి, నరవేని విజయ్, అల్లుకోరు గోపి బిజేపీ మండల అధ్యక్షులు పంచిరి విజయ్, జనరల్ సెక్రటరీ వీటల్ రాజేందర్, కిషన్ మోర్చా అధ్యక్షులు ఏలేటి రాజు, బీజేవైయం మండల అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు, అల్లికోరు గోపి, అంబల్ల సుదర్శన్,అన్నెల సురేష్,బొల్లాపెల్లి రాహుల్,ద్యావనపల్లి శరత్, గడ్డం రాజు, బిజెపి, బిజెవైఎం యువ మోర్చా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నషా ముక్తి భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమం

మేడిపల్లి, ప్రభాతవార్త :



నషా ముక్తి భారత్ అభియాన్ లో భాగంగా బ్రహ్మ కుమారీ ఈశ్వరీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళ వారం డ్రగ్స్ పై అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా డ్రగ్స్‌కు బానిస కాకుండా, ఇతరులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజాన్ని వ్యసనాల నుంచి రక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, చట్టాలకు కట్టుబడి ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా, వ్యసనరహితంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అనీస్, ఉపన్యాసకులు సాయికృష్ణ, రాంబాబు, అర్జున్, రాజశేఖర్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దేశాయి పెళ్లి నుండి కొదురుపాక వెళ్ళు రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలి

సిపిఎం బోయిన్ పల్లి మండల కార్యదర్శి గురి జాల శ్రీధర్

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలంలోని దేశాయిపల్లి నుండి కొదురుపాక వెళ్ళు రహదారి అధ్వానంగా నరకప్రాయంగా మారిందని తక్షణమే ఆ రహదారిని బాగు చేయాలని సిపిఎం బోయిన్ పల్లి మండల కార్యదర్శి గురి జాల శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డుపై నిల్చోని నిరసన వ్యక్తం తెలియజేస్తూ రోడ్డు యొక్క దుస్థితిని పలువురికి తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణమే రోడ్డు ఫినిషింగ్ నిర్మాణ పనులు చేపట్టి ఈ ప్రాంత వాసులకు ప్రయాణం సులభతరం చేసే విధంగా పనిచేయాలని నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్ ,గ్రామ ప్రజలు మడిశెట్టి గంగయ్య, గోపాల్ ,కొంకటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:



ఈశ్వరియా బ్రహ్మ కుమారీ స్ ఆధ్వర్యంలో కోరుట్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్లో, లిటిల్ జీనియస్ హై స్కూల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా నిర్వాహకులు పిల్లలకు మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాల గురించి,భవిష్యత్ లో కూడా తాము పెట్టుకున్న లక్ష్యం పైనే ఫోకస్ చేయాలని, మానవుని నైతిక విలువల గురించి,నిత్య జీవితంలో ఏమైనా సందేహాలు ఉంటే తమ తల్లిదండ్రులను లేదా అధ్యాపకులను సంప్రదించి సమాధానాలు తెలుసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వక్త బీకే రాజేశ్వరి,కాలేజీ, స్కూల్ యాజమాన్యం,బీకే శోభారాణి,బీకే నిరంజన పాల్గొన్నారు.

సీఆర్పీ లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్గా పదిహేను సంవత్సరాలు విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన సత్యనారాయణ టిజియుయస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నునావత్ రాజు మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం అందించడంలో సత్యనారాయణ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. విధి నిర్వహణ లో నిబద్ధతతో పనిచేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు.సీఆర్పీల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని, సర్వశిక్షా అభియాన్ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా విద్యారంగానికి సేవలందించిన సీఆర్పీ లను ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా ఖాళీ చేతులతో ఇంటికి పంపడం తీవ్రంగా బాధాకరమన్నారు. సీఆర్పీ లు, సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి గౌరవప్రదమైన రిటైర్మెంట్ బెనిఫిట్‌గా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్థిక సహాయం అందించాలని, వారి సేవలకు తగిన గుర్తింపు కల్పించాలని టి జి యు యస్ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌రావు,జోస్నా,గంగాధర్,బారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కరించాలి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలం లో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులను సరఫరా చేయాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేసింది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయింది అని అన్నారు.

త్రివర్ణ పతాకంతో కదం తొక్కిన విద్యార్థులు

150 మీటర్ల త్రివర్ణంతో భారీ ప్రదర్శన

జై హింద్ నినాదాలతో హోరెత్తిన సుల్తానాబాద్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:





హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ దేశభక్తి స్ఫూర్తిని నింపింది. మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ ఉషణ అన్వేష్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 2 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సుమారు 150 మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు చేతబట్టి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబట్టి విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'జైహింద్', 'భారత్ మాతాకీ జై' అంటూ చేసిన నినాదాలతో సుల్తానాబాద్ పట్టణం మార్మోగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జున్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, కాసాగోని నిర్మల, కందునూరి కుమార్, ఎండీ రఫీక్, మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్, కొల్లూరి సంతోష్‌కుమార్, కోట నాగేశ్వర్, కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, బండారి లత, పుచ్చకాయల హనుమంతరెడ్డి, రాజన్న పటేల్, ఎల్లేంకి రాజన్న, గుడ్ల వెంకటేష్, వలస సాయి, ఎర్రం సంతోష్‌రెడ్డి, వీరగోని కిరణ్, వెంకటేష్ దాసరి, పొన్న శ్రీనివాస్, ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు..

వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు..

సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు..

విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు..

అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆర్‌జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15న జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లపై మంగళవారం వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వేడుకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జీఎం సూచించారు. ప్రాంగణంలో షామియానాలు, సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు, వృద్ధులకు అనుకూలంగా ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈసారి వేడుకల్లో ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని జీఎం ఆదేశించారు. జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఫొటోలు



తీసుకునే అవకాశం కల్పించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, ధ్వని వ్యవస్థ, లైటింగ్, జెండా ఆవిష్కరణ ప్రాంతాలను ముందుగానే పరిశీలించి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు జనరేటర్‌ను సిద్ధంగా ఉంచాలని ఎలక్ట్రికల్ విభాగం అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే వారికి తాగునీటి వసతి కల్పించాలన్నారు.సివిల్, ఎలక్ట్రికల్, పర్సనల్, భద్రత, వైద్య తదితర అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జీఎం కోరారు. వేడుకలు ఆర్‌జీ1 ఏరియా ప్రతిష్ఠను ప్రతిబింబించేలా వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.సమావేశంలో ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజినీర్ రాజాజీ, ప్రాజెక్టు అధికారి రమేష్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, అధికారులు జితేందర్‌సింగ్, డేవిడ్, కర్ణ, ప్రతాప్ గిరిరాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మవేణు, శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, రాజేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బోనస్ ప్రకటించిన సన్నాలను రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి. బి.భాస్కర్

ఓదెల,ప్రభాతవార్త:



ప్రభుత్వం బోనస్ ప్రకటించిన 7 రకాల సన్న రకం వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలుపుతూ రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన సంబంధిత విత్తన దుకాణాన్ని సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, విత్తనాలు కొనుగోలు చేసిన రశీదు తీసుకెళ్లాలని తెలిపారు.అదేవిధంగా విత్తన దుకాణాల్లో కాకుండా ప్లాంట్ లేదా ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు తీసుకొని సాగు చేసిన రైతులు తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓలను) సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని ఏవో భాస్కర్ సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ప్రయోజనం పొందేందుకు అర్హత కలిగిన రైతులందరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

టేబుల్ టెన్నిస్ పోటీల్లో రైజింగ్ సన్ విద్యార్థి ప్రతిభ

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న ముబస్సిర్

విద్యార్థిని అభినందించిన కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, హెచ్ఎం హకీమ్ ఖాన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



టేబుల్ టెన్నిస్ పోటీల్లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ముబస్సిర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ముబస్సిర్ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుని విజేతగా నిలిచాడు. దీంతో ఈనెల 12న సికింద్రాబాద్‌లోని జి.ఎస్.ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీలో నిర్వహించే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి వెల్లడించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని రైజింగ్ సన్ పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడిని కూడా యాజమాన్యం అభినందించింది.

నూతన మాల సంఘం కమిటీ ఎన్నిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మన్నెంపల్లి మాల సంఘం నూతన గ్రామ శాఖ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .నూతన అధ్యక్షులు బూడిద కొమురయ్య, ఉపాధ్యక్షులు అసోధ భూమయ్య, ప్రధాన కార్యదర్శి అసోధ బాలయ్య, కోశాధికారి తుమ్మల రమేష్, ఆర్గనైజర్ బూడిద వెంకటి, గౌరవ అధ్యక్షులు అసోధ అంజయ్య బూడిద రమేష్,కార్యవర్గ సభ్యులు మేడి హరీష్,బూడిద సంపత్ మాల సంఘం సభ్యులుగా బూడిద శ్రీనివాస్, వేముల దేవేందర్, బూడిద రాజయ్య,బూడిద పోచయ్య, అసోధ చంద్రయ్య, అసోధ కనుకయ్య,అసోధ మహేష్, వేముల సంపత్, బూడిద అక్షయ్,బూడిద అశోక్,బూడిద రాజు,అసోధ రాజమల్లు, బూడిద మోహన్లను కమిటీ సభ్యులుగా నియామకం అయ్యారు.

నా భూమి సాగును అడ్డుకుంటున్న నా సోదరునిపై చర్యలు తీసుకోవాలి

వీణవంక,ప్రభాత వార్త:

వీణవంక మండలము వల్భాపూర్ గ్రామానికి చెందిన స్వయాన తమ్ముడు వీరబోయిన రవీందర్ నా వ్యవసాయ సాగుభూమిని సాగుచేయకుండా అడ్డుకొంటున్నాడని వీరబోయిన శ్రీనివాస్ మంగళ వారం విలేకర్ల ఎదుట బోరున విలపిం చారు.మండలములోని వల్భాపూర్ గ్రామానికి చెందిన వీరబోయిన మల్లయ్యకు పెద్ద కుమారుడను నేను,రెండవ కుమా రుడు రవీందర్ , మూడవ కుమారుడు దేవేందర్ ముగ్గురు కుమారులము. మల్లయ్య మరణాంతరం తనకున్న వ్యవసాయ భూమి నీ పెద్ద మనుషుల సమక్షంలో సమానంగా మూడు వాటాలుగా పంచుకొన్నామని శ్రీనివాస్ వివరిచాడు. కొద్ది రోజుల తర్వాత రెండవ వాడు ఈ పద్ధతి నచ్చలేదని, తిరిగి వివాదానికి దిగగా లాటరీ పద్ధతి నీ ఏర్పాటు చేయగా,పాత భూమియే రవీందర్ కు రావడం జరిగింది.సవ్యంగా సాగిన వ్యవసాయంలో 20 సంవత్సరాల తర్వాత రెండవ తమ్ముడు రవీందర్ గత 15 రోజులుగా అందరి భూములను అడ్డంగా పంచాలని,సాగు కోసం పోసిన నార్లు ముదురుతున్న క్రమంలో ఉమ్మడి వ్యవసాయ భావి మోటార్ స్టార్టర్లు, ఫీజులు తీసుకొని వెళ్లి నన్ను ఇబ్బంది పెడుతూ నా పై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు.తిరిగి అతనిపై జరిగిన తతంగం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన, పోలీసులు న్యాయం జరుగుతుందని చెప్పినప్పటికీ భావి కి విద్యుత్ షాక్ ను అమర్చాడని తిరిగి పోలీస్ లకు ఫిర్యాదు చేసిన అతనిపై పోలీస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి, అతన్ని కట్టడి చేసి నాకు న్యాయం చేయాలని భాదితుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశాడు.

హరిపురంలో లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

-హర్షం వ్యక్తం చేసిన వినియోగదారులు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామంలోని రాణి రుద్రమ నగర్, సర్వాయి పాపన్న నగర్ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న లోవోల్టేజ్ సమస్యకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం లభించింది.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ చొరవతో విద్యుత్ అధికారుల తో కొత్త 25 రీజుతి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారుఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడడంతో విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్, బొమ్మ ఐలయ్య, మాకోటి ఓదెలు, తుమ్మల లక్ష్మయ్య, అట్టేపల్లి రాజు, గుండేటి కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ సదానందం, లైన్మెన్ మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

దేశ సమైక్యత కోసమే హర్ ఘర్ తిరంగా యాత్ర

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. అనూప్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:





దేశ సమైక్యత, దేశభక్తి భావాన్ని ప్రజల్లో పెంపొందించడమే లక్ష్యంగా బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర చేపట్టినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావు పేర్కొన్నారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనీకేల నవీన్ ఆధ్వర్యంలో ఐదువందల మీటర్ల పొడవైన జాతీయ జెండాతో సుమారురెండు వేల మంది విద్యార్థులతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డా. రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. అనూప్ రావు, పూదరి అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. అనూప్ రావు మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయ భావం, దేశభక్తిని ప్రజల్లో మరింత పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఐదు వందల మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు చేతబట్టి దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధర్మపురి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, మున్సిపల్ బీజేపీ వైస్ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, పట్టణ ఉపాధ్యక్షుడు కొయ్యల లక్ష్మణ్, ఐటీ సెల్ కన్వీనర్ పాస్కంటి శ్రీనివాస్,తల్లోజి భాస్కర్, కాలాలి రాజిరెడ్డి, పుడుకారం కిషోర్ రెడ్డి, కోయల్ కర్ లింగేశ్వర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్, భీమ్నాథ్ విజయ్, గుండవేని శేఖర్, సుంకే అశోక్, ఏలేటి నరేందర్ రెడ్డి, బొడ్ల నాగేష్, బొడ్ల అనిల్, శంభోజి వివేక్, ఇల్లందుల కృష్ణమాచారి, తిరుసుల్లా అర్జున్, పుల్ల సౌజన్య, దండగ రజిని, లాస్య, నేమూరి వరలక్ష్మి , కళ్యాణి తదితర బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

వృద్ధులకు టాస్క సేవలు అభినందనీయం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త ఆగస్టు :



జిల్లా లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి అన్నారు. మంగళవారం మెట్ పల్లి లో మున్సిపల్ చైర్ పర్సన్ స్వగృహ భవన్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ముద్రించిన వృద్ధుల చట్టం పత్రిక లను మున్సిపల్ చైర్పర్సన్ లింబాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ కేంద్రం లో సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సొడాల కమలాకర్, కోశాధికారి ఎం. స్వామి ల బృందం నిరాధరణకు గురవుతున్న వృద్ధుల కు అండగా ఉంటూ వారి కేసుల పరిష్కారం కు చేస్తున్న కృషి ని అభినందించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అనేక సందర్భాల్లో పలువురు భాధిత వృద్ధులు మా అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని, వారి పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తూ పరిష్కారం చూపుతున్నామని, వినని వారిపై ఆర్డీ వో లకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సొడాల కమలాకర్, కోశాధికారి మద్దెనపల్లి స్వామీ, ఎం. డీ. యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశార.ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, తరగతి గదుల పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొగిలిపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే సంజయ్ పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంట సామగ్రి తదితర అంశాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ నాయకుడికి ఎమ్మెల్యే సంజయ్ ఆర్థిక సాయం

ఇబ్రహీంపట్నం/మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు నారే టైలర్ సాయన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పందించారు. ఆయనకు తన వంతు ఆర్థిక సహాయాన్ని వర్షకొండ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా మంగళవారం అందజేశారు. అనారోగ్యంతో ఉన్న సాయన్న త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌కు సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



శ్రీ మహాలక్ష్మి అమ్మవారి బోనాలు, వన భోజనాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌ను బీఆర్ఎస్ యువ నాయకులు మొరపు తేజ, కొండ్లేపు శ్యామ్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రతకు కృషి చేసిన కమిషనర్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణి

మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త: మండలంలోని జగ్గాసాగర్ ప్రభుత్వ



ఉన్నత పాఠశాలలో దివంగత మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణ రెడ్డి(దామన్న) సోదరుడు తుమ్మల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు 130 స్టీల్ ప్లేట్లు మంగళవారం పంపిణి చేశారు.ఇట్టి ప్లేట్లు మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే విధంగా ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజిరెడ్డి, కొల్లెపు శ్రీనివాస్ లు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, ఉప సర్పంచ్ లక్క చిన్నయ్య, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు రాధిక,నాయకులు గడ్డం శివారెడ్డి,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కే.జీ.బీ.వీ లో వసతులు పరిశీలించిన సర్పంచ్

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండల కేంద్రం లోని కస్తూర్బా



బాలిక విద్యాలయం ను మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మంగళవారం సందర్శించారు.కే.జీ.బీ.వీ స్పెషల్ ఆఫీసర్ జె. శ్రీలత పాఠశాల లో ప్లే గ్రౌండ్ లో పిల్లలకు ఆటలు ఆడుకునేందుకు మైదానం భారీ వర్షాలకు కోత కు గురి అయింది కావున మైదానం ను మొరం తో లెవెలింగ్ చేయించండి అని సర్పంచ్ తో అన్నారు.దీనికి సర్పంచ్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ గ్రామపంచాయతీలో పింఛన్ దరఖాస్తుల స్వీకరణ

మల్లాపూర్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పింఛన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నుండి మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ పింఛన్లకు సంబంధించిన అర్హతలు,అవసరమైన పత్రాలు మరియు ఇతర సందేహాలపై గ్రామ ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేసి దరఖాస్తుల సేకరణ చేపట్టినాము,మల్లాపూర్ గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి గూరుడు శ్రీనివాస్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అరికుప్పల చిన్న రాజం, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేతన్న హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

- కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు మానుకోవాలి
- అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ భారీ ధర్నా

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



నేత కార్మికుడు వెంగళ వెంకటేశం హత్య కేసులో కీలక సూత్రధారులు, పాత్రధారులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా హత్య రాజకీయాల ను మానుకోవాలని హెచ్చరించారు. వెంగళ వెంకటేశం దిగ్భ్రాంతికర హత్య కేసులో ఎంతటి వారున్నా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నేరస్తులందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖపై తమకు పూర్తి గౌరవం ఉందని, విచారణను పారదర్శకంగా జరిపి బాధితులకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ దారుణ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి బీఆర్ఎస్ నేతలపై నెట్టాలని కాంగ్రెస్ నాయకులు పన్నిన కుట్రలను పోలీసులు ఛేదించడంతో వారి నిజస్వరూపం బయటపడిందన్నారు.పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీఆర్ఎస్ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అనేక తప్పుడు కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించారు. గతంలో పనిచేసిన కలెక్టర్ కూడా కాంగ్రెస్ ఒత్తిళ్లకు తలొగ్గి బీఆర్ఎస్ శ్రేణులపై తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టించారని మండిపడ్డారు. నేత కార్మికుడి హత్యను సైతం ఆత్మహత్యగా బనాయించి తమ నాయకులపై మోపేందుకు చూసిన కాంగ్రెస్ కుటిల రాజకీయాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రవీణ్, మ్యాన రవి, మండల శాఖ అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, దత్తాద్రి, అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పది

ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి
మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో . మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా కేంద్రంలో కళాకారులు అందరు కూడా బోనాల ఉత్సవాల కార్యక్రమం లో పాల్గొని బోనం ఎత్తి రాష్ట్రం అంత సుభిక్షంగా ఉండాలి ఏలినో ప్రమాద పరిస్థితిలో వర్షాలు అనుకూలించి కాలం కలిసి రావాలి రైతాంగానికి మంచి పంటలు పండాలి సమాజమంతా శాంతి సౌభాగ్యాలతోని కలకలలాడాలని ఆలోచనతోని ఆడబిడ్డలు అందరు కూడా బోనం ఎత్తుకొని బోనాల పండుగ ఇంత ఘనంగా నిర్వహింప చేయడం అభినందనీయంతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆనాడు కేసీఆర్ పిలుపు మేరకు ప్రధాన పాత్ర పోషించింది కళాకారులు జానపద కళాకారులుకళాకారులు అందరు కూడా గజ్జె కట్టి సమాజాన్ని చైతన్యపరిచే విధంగా సమాజాన్ని జాగ్రత్తపరిచే విధంగా తెలంగాణ భావనలను రేకెత్తించే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో మాత్రమే యావత్ తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందగలుగుతాం నీళ్లు నిధులు నియామకాలు మన హక్కుగా భావించే అటువంటి నీటి హక్కు పొందే విధంగా గోదావరి కృష్ణా జలాలపై మన హక్కులు పొందగలగాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో మాత్రమే సాధ్యం అవుతుంది అని ఆనాడు కెసిఆర్ పిలుపుమేరకు కళాకారులు అందరు కూడా గజ్జ కట్టి సమాజంలో ప్రధాన పాత్ర పోషించింది కళాకారుల బృందంతెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలంలో కొంత పురోభివృద్ధి సాధించగలిగినప్పటికి ఇంకా కూడా సాధించవల్సింది ఉందిరాబోయే కాలంలో ఉదయ ఆశయాలు సాధించుకునే విదంగా జల వనరులపై మన హక్కులు పొందటంతో పాటుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రదానం ఎందరో నిరుద్యోగ యువత విద్యా అవకాశాలతోని కొంత ముందుకు పోగలిగినప్పటికీ ఉద్యోగాలు ప్రదానం ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందరికి కల్పింప చేయబడడం ప్రభుత్వ లక్షంగా ఉండాలని కోరుకుంటూ జగిత్యాల అనేది ఉద్యమాల గడ్డ జగిత్యాలకు ఒక ప్రత్యేకత ఉంది.ఉద్యమాలలో ముందు వరసలో నిలిచింది జగిత్యాల గత్తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో కూడా అగ్రస్థానంలో నిలిచింది జగిత్యాల గడ్డ మళ్ళీ జగిత్యాల తీర్చిదిద్దే విదంగా కేసీఆర్ గారి పిలుపు ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం బలోపేతం కొరకు నిస్వార్థంగా కళాకారులు తెలంగాణ తెలుగు తల్లి ఆశీర్వచనాలతో ముందుకు ఉథం కట్టడం మళ్ళీ ఈకార్యక్రమాన్ని చేపట్టడం మా తల్లులు అడబిడ్డలు అందరు బోనాలు ఎత్తుకొని మిమ్మల్ని చూస్తు ఉంటే తెలంగాణ తల్లి బోనం ఎత్తుకొని కార్యక్రమాన్ని నిర్వహింప చేసినట్టు ఉందిమీరు ఉద్యమకారులు గా తెలంగాణ రాష్ట్రానికి మీరు చేసిన కృషికి మిమ్మల్ని అభినందిస్తూ భవిష్యత్ లో కళాకారులను ఆదరిపచేసే విదంగా కళాకారులకు అండగా నిలిచే విదంగా తెలంగాణ గడ్డ కేసీఆర్ నాయకత్వం ఎప్పటికి అండగా ఉంటుంది తోడుగా ఉంటుంది నేను కూడా ఒక సోదరుడిగా మీ ఆప్తుడిగా మీకు అండగా ఉండడం జరుగుతుంది .

బీర్‌పూర్ లో ఘనంగా బీజేపీ బైక్ ర్యాలీ

హర్ ఘర్ తిరంగాతో పెంపొందేది దేశభక్తి,జాతీయ ఐకమత్యం

బీర్‌పూర్, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ జెండాలతో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నారపాక అశోక్ మాట్లాడుతూ.. తిరంగా పతాకం మన జాతీయ గౌరవానికి, కోట్లాది భారతీయుల ఐకమత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,"దేశం ముందు – మనం తర్వాత" అనే భావనతో కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి, కుటుంబాల్లో దేశభక్తిని, బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష ్యమని తెలిపారు.అనంతరం జాతీయ జెండాలు చేతబట్టి నాయకులు, కార్యకర్తలు"భారత్ మాతాకీ జై", "వందే మాతరం" నినాదాలతో బీర్‌పూర్ మండలంలో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించి దేశభక్తి స్ఫూర్తిని చాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి రవి, నాయకులు సామల గంగాధర్, మామిడిపెల్లి లింగన్న, అజ్మీరా రాజేందర్, ఉయ్యాల స్వామి, దాసరి రామన్న, అజ్మీరా రాజు, లాలూ నాయక్, అల్లే మల్లేశం, కాడ తిరుపతి, అల్లే వేణు, అరె దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ భీమేష్ తండ్రి కోటగిరి లక్ష్మీ నారాయణ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు. నాయకులు నాదేం శంకర్,దాసరి ప్రవీణ్, పోతునూక మహేష్, తదితరులు ఉన్నారు.జగిత్యాల పట్టణానికి చెందిన బ్రహ్మానందం మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం శ్మశాన వాటిక మోతే లో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు తదితరులు ఉన్నారు.

జగిత్యాలలో అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు ప్రభుత్వం ఈ ఏడాది మొదటి సంవత్సరం సిలబస్ మార్చింది. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్, ఆర్ట్స్ విద్యార్థులకు 20 మార్కులకు ఇంటర్నల్స్ ప్రవేశపెట్టింది. దీనికి అనుగుణంగా అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు మంగళవారం స్థానిక ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి సిహెచ్. శరత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు, కెమిస్ట్రీ, కామర్స్ అధ్యాపకులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె. నాగభూషణం తెలిపారు. కళాశాలలోని డిజిటల్ బోర్డుల (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్) ద్వారా బోధనపై అవగాహన కల్పిస్తున్నారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా తెలుగులో రమేష్, కృష్ణవేణి, కెమిస్ట్రీలో మాధురిలత, మురళి, శివాజీ, కామర్స్‌లో శ్రీనివాస్, సంతోష్ వ్యవహరిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 మంది జూనియర్ లెక్చరర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

కొల్వాయి అక్షర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

బీర్ పూర్ ప్రభాత వార్త.



బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలోలయన్స్ క్లబ్, కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాలల సంయుక్త సహకారంతో మంగళవారం అక్షర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ భాస్కర్ మాడేకర్ నేతృత్వంలోని నిపుణులైన వైద్య బృందం మొత్తం 60 మందికి అధునాతన పరికరాలతో కంటి పరీక్షలు పూర్తి చేశారు. అందులో 20 మందికి కంటి చూపు సమస్య తీవ్రంగా ఉండి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. అలా ఎంపిక చేసిన రోగులను ఉచిత మెరుగైన చికిత్స, శస్త్రచికిత్సల కోసం లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ద్వారా కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి కృషి : అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

–ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల శ్రీ భక్త మార్కండేయ ఆలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 5లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య అంతకుముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లో అన్ని కుల సంఘాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది. మార్కండేయ ఆలయ అభివృద్ధి కి మరింత కృషి చేస్తా.. రాజకీయాల్లోకి రాకముందే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి సహకారం తో జగిత్యాల పట్టణం మరింత అభివృద్ధి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి ఎఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,సెక్రటరీ బండ శంకర్ ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, వీరబత్తిని శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,కౌన్సిలర్ లు పవిత్ర మహేష్, సాయి కిరణ్ ,వేముల శ్రీనివాస్ అధ్యక్షులు భోగ గంగాధర్ కార్యవర్గ సభ్యులు,సంఘం సభ్యులు ,నాయకులు క్యాదసు నాగయ్య, నక్కల రవీందర్ రెడ్డి,వినోద్, కుసరి అనిల్ ,దుమల రాజ్ కుమార్ ,మహేందర్, శ్రవణ్,పంబాల రాము,కూతురు శేఖర్,దాసరి ప్రవీణ్,అల్లే గంగ సాగర్, మిలింద్ విజయ్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతి ప్రతీక బోనాలు : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ సంస్కృతికి ప్రతి కాగా బోనాలు మునిస్తాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ వారి ఆధ్వర్యంలో జగిత్యాల మినీ స్టేడియం నుండి పోచమ్మ వాడలో పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ మరియు సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య సీనియర్ నాయకులు, నాయకులు బండ శంకర్ కౌన్సిలర్ లు అరవ లక్ష్మీ దయల చంద్ర కళ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లిక్ తేజ, సీనియర్ కళా ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు,ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, అభి,కొమరవెల్లి చిరంజీవి,పి.ఎల్ రెడ్డి,సునీల్,క్రాంతి దగడు, కచ్చు మహేష్ ,మహేష్,గంగాధర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు కురవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ రోజు యూట్యూబ్ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల వేడుకల్లో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉంది.నేటి కాలంలో సోషల్ మీడియా, యూట్యూబ్ ద్వారా మన తెలంగాణ కళలు, జానపద సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తున్న కళాకారుల కృషి అభినందనీయం.మన పండుగలు కేవలం ఆచారాలు మాత్రమే కాదు. అవి మన సంస్కృతిని, మన చరిత్రను, మన ఐక్యతను భావితరాలకు అందించే వారధులు. యువత మన సంప్రదాయాలను కాపాడుతూ, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వాటిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందించదగ్గ విషయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మన సంస్కృతి, కళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తోంది. కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, మన ప్రాంతంలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు మన వంతు సహకారం అందిస్తామని తెలియజేస్తున్నాను.

షేర్‌వాల్ టెక్నాలజీ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలో షేర్‌వాల్ టెక్నాలజీతో తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు.గ్రామానికి చెందిన గాదె సంధ్య శ్రీనివాస్ నిర్మించుకున్న ఈ ఇంటిని హబ్సిపూర్‌కు చెందిన యువకులు సతీష్,విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్మించారు.డబుల్ బెడ్‌రూమ్, హాల్,కిచెన్‌తో కూడిన ఈ నివాసాన్ని కేవలం 5 లక్షల బడ్జెట్‌లో నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొనియాడారు. పేద ప్రజలకు అప్పుల భారం కాకుండా,వేగంగా సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం షేర్‌వాల్ సాంకేతికతను ప్రోత్సహిస్తోందని తెలిపారు.దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని,మొదటి విడతలో 3,500 ఇళ్ల మంజూరు కాగా,రెండో విడతలో మరో 2,000 ఇళ్ల మంజూరు కానున్నాయని వెల్లడించారు.అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాదు కాబట్టి యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని,లబ్ధిదారులు ఈ ఆధునిక నిర్మాణ సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు,సీనియర్ నాయకులు బాల ముకుందం,ఏఎంసీ మాజీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి,నాయకుడు శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం లో వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రీయ విద్యాలయ చెల్గల్‌లో 202627 విద్యా సంవత్సరానికి వివిధ పోస్టులకు ఒప్పంద ప్రాతిపదికన సిబ్బంది ఎంపిక ప్యానెల్ తయారీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలవాటిక ఉపాధ్యాయులు, ప్రాథమిక ఉపాధ్యాయులు (పి ఆర్ టి ఎస్) పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులు 24.08.2026న వాక్‌ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. అలాగే కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, స్పెషల్ ఎడ్యుకేటర్, సంగీత/నృత్య శిక్షకులు పోస్టుల కోసం 25.08.2026 న వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి,అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు, ధ్రువపత్రాలతో నిర్దేశతేదీల్లో కేంద్రీయ విద్యాలయ చెల్గల్‌కు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఇంటర్వ్యూలకు సంబంధించిన అర్హతలు, ఖాళీలు, సమయాలు, అవసరమైన ధ్రువపత్రాలు తదితర పూర్తి వివరాల కోసం కేంద్రీయ విద్యాలయ చెల్గల్‌ను సంప్రదించడంతో పాటు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలని ఆయన తెలిపారు.

జగిత్యాల వార్త



లక్ష్మీపూర్ వాసులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నందయ్య మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.గ్రామానికి చెందిన ఏలేటి గంగారెడ్డికి 1,08,000,సంగేపు ప్రేమలతకు 28,000 విలువైన చెక్కులను నాయకులు చేతుల మీదుగా అందించారు.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ ఉపసర్పంచ్ సత్తిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, అబ్బూరి మల్లేశం, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిర్మలాపూర్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలు, పోచమ్మ బోనాలతో డప్పు చప్పుళ్ల, డీజే సౌండ్ మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామపంచాయతీ కూడలి వద్ద పోతరాజుల విన్యాసాలు, విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ తైదల అంజయ్య మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు మన సంస్కృతిని తెలుసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగుల మల్లేష్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ సాయిలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో గెస్ట్ టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లిలోని తెలంగాణ మాదిరి పాఠశాలలో 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు గంటల ప్రాతిపదికన పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.టిజిటి ఆంగ్లం, సామాజిక శాస్త్రం విభాగాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి.ఆంగ్ల పోస్టుకు ఎంఏ ఆంగ్లం,బిఇడి తో పాటు టెట్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా బిఏ,బిఇడి,టెట్ అర్హత కలిగి ఉండాలి.అలాగే సోషల్ స్టడీస్ పోస్టుకు బిఏ లేదా బి.కామ్ తో పాటు బిఇడి, టెట్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల అసలు సర్టిఫికెట్లు,ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో 2026 ఆగస్టు 13న ఉదయం 10 గంటలకు పాఠశాలలో జరిగే నమూనా తరగతులు,నేరుగా హాజరుకావాలని కోరారు.అదే రోజు దరఖాస్తుల స్వీకరణ, నమూనా తరగతి నిర్వహించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపడతామని ప్రిన్సిపాల్ తెలిపారు.

చేయూత పింఛన్లకు గోల్డెన్ ఛాన్స్

-అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కావొద్దు

-గుర్తించే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొత్తగా పింఛన్లకు అర్హత పొందే వారిని శాచురేషన్ మోడ్‌లో గుర్తించి, వారం రోజుల్లో అర్హులందరినీ గుర్తించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామము ప్రతి వార్డు వైజ్ గా ఈ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో డి ఆర్డిఓ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ చిత్రా మిశ్రా చేయూత పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. గ్రామం, వార్డు వారీగా ముందుగా అర్హులను గుర్తించి, వారితో దరఖాస్తులు చేయించే విధానం.. చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చాలా ఏళ్ల తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేదలందరికీ అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నందున ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి అర్హులు దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా చైతన్యం కల్పించాలని ఆదేశించారు.తొలి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, హైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వనున్న నేపథ్యంలో ఆయా వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని తెలిపారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర సిబ్బంది సహకారంతో విస్తృతంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర పింఛన్లకు అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ఒక్క అర్హుడి కేసు కూడా మిస్ కాకుండా అధికారులు ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొత్తగా ఎంతమంది పింఛన్లకు అర్హులవుతారో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు.ఒంటరి మహిళలు తమ జనన ధ్రువపత్రం, ఎస్సెస్సీ మెమో, ఓటరు గుర్తింపు కార్డు వంటి అందుబాటులో ఉన్న పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు అవగాహన కల్పించాలనీ, అవసరమైన సందర్భాల్లో స్థానిక విచారణ, సంబంధిత ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. వితంతు మహిళలు తమ భర్త మరణ ధ్రువపత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలని, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ సిద్ధంగా ఉంచుకుని చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.కరీంనగర్ నగరపాలక సంస్థతోపాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియను మరింత సవాలుగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కరీంనగర్‌లో కార్పొరేటర్లు, ఇతర మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మున్సిపల్ అధికారులు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళల సహకారం తీసుకుని అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఆర్‌డీవో గీత, మెప్మా పీడీ స్వరూపారాణి, డీపీవో జగదీశ్వర్‌తో పాటు మున్సిపల్, అధికారులు పాల్గొన్నారు.

వైద్య సేవలను విస్తృత పరచాలి

-డిఎంహెచ్ఓ డా.రాజగోపాల్ రావ్

-పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ



కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త:

వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కలిసి ప్రజలకు వైద్య సేవలను విస్తృత పరచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావ్ అన్నారు. వెల్ది, చెల్లూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్సిడి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్, పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను, దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు. హాస్పటల్ కు వచ్చిన పేషంట్లను సేవలు అందే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్, వార్డు మెంబర్, ఆశా కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త, ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ కలిసి ప్రతి వారము సమావేశం నిర్వహించి ఫీవర్ సర్వే, మెడికల్ క్యాంప్, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే గురించి చర్చించాలని సూచించారు. టీ హబ్ కు ఫీవర్ శాంపిల్స్ ఎప్పటికప్పుడు పంపించాలని, వైద్యాధికారులు ముందస్తుగా మెడికల్ క్యాంపు గురించి తెలియజేయాలని, పరిసరాల పరిశుభ్రత, డ్రింకింగ్ వాటర్ సోర్సెస్, వెక్టార్ బార్న్ వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పాము కాటు, కుక్కకాటుకు సంబంధించిన మందులను నిల్వ ఉంచుకోవాలని, సిబ్బందికి సెలవులు అవసరమైనచో ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలని తెలియజేశారు. గర్భవతుల పరీక్షలు, అభా కార్డుల నమోదు సంఖ్యను పెంచాలన్నారు. 13 సంవత్సరముల వయస్సు పైబడిన వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన అందరిని, రీస్క్రీనింగ్ చేస్తూ సమాచార సేకరణ చేయాలని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.సంతోష్ కుమార్, డా.వరుణ, డా.బీయా బని, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనను ప్రజలు డిలీట్ చేయక తప్పదు

సిపిఐ ప్రచార జాతా. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



మానకొండూర్,ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా ప్రజలు డిజిటలైజేషన్ ను ఉపయోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ పదే పదే చెప్పడం వల్ల ప్రజలంతా డిజిటలైజేషన్ ను ఉపయోగించుకుంటున్న తరుణంలో ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నాడని, ఆ భారాన్ని మోయలేక ప్రజలు రానున్న రోజుల్లో తమ ఓట్ల ద్వారా బిజెపి ప్రభుత్వాన్ని, నరేంద్ర మోడీని డిలీట్ చేయక తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాతా 6వ రోజు మానకొండూర్ మండలంలో ముంజంపల్లి, చెంజర్ల,కొండపల్కల, దేవంపల్లి,ఊటూర్ గ్రామాల్లో కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తూట్లు పొడుస్తూ, కార్పొరేట్, పెట్టుబడిదారులకు ప్రజా ధనాన్ని దోచిపెడుతుందన్నారు. విద్యార్థి,యువజన,కార్మిక,రైతు వ్యతిరేక విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. నిత్యావసర సరు కుల ధరలు,పెట్రోల్, డీజల్,వంట గ్యాస్ ధరలు పెంచారని,ప్రజలపై పన్నుల భారం వేస్తూ,కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తున్నారని, సిపిఐ, వామపక్షాలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని,పేదలకు ఉపయోగపడే ప్రతీ పథకంపై ఆంక్షలు విధించాలని చూస్తోందని ఆరోపించారు. డిజిటల్ ఇండియా పేరుతో క్యాష్ లెస్, క్యాష్ లెస్ అని చెప్పిన మోడీ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం వేయడానికి సిద్ధమైనదన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం పాలనపై విసుగు చెందుతున్న నేపథ్యంలో మార్పు కోసం సెప్టెంబర్ ఒకటవ తేదీన సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఢిల్లీలో జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అధిక సంఖ్యలో సిపిఐ శ్రేణులు ఢిల్లీకి తరలి రావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి,మండల కార్యదర్శి రాజిరెడ్డి, జాతా కో ఆర్డినేటర్స్ కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బోయిని అశోక్,గూడెం లక్ష్మీ,నాగెల్లి లక్ష్మారెడ్డి, బేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, బామండ్ల పెల్లి యుగేందర్, ఎరబోయిన సదయ్య,సావన పెల్లి నాంపల్లి, కిరణ్, శేఖర్, శాతారాజు సంపత్, పంది రాజు,మద్ది కొమురయ్య పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

రేషన్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండలం అలుగునూరు (8వ డివిజన్) పరిధిలోని వేంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ ద్వారా అందించే బియ్యం తదితర నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా రేషన్ దుకాణాల నిర్వహణ ఉండాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రేషన్ దుకాణం నిర్వాహకులు పారదర్శకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.నూతన రేషన్ దుకాణం ఏర్పాటుతో మహాత్మానగర్, పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ప్యాక్స్ చైర్మన్లు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, రేషన్ డీలర్ అయితం లావణ్య, పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,అయితం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడికి సన్మానం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



ఆర్ ఎస్ ఎస్ సంఘ కార్యకర్తగా, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా, అనేక మండలాల ఇన్‌చార్జిగా బీజేపీ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వ స్ఫూర్తితో, వారి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ, క్రమశిక్షణ, నిబద్ధత, నిరంతర ప్రజా సేవ, కార్యకర్తల పట్ల ఆత్మీయతను తన బలంగా చేసుకుని ప్రతి సామాన్య కార్యకర్తకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఎదిగిన సాయిని మల్లేశం భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సందర్భంగా చిగురుమామిడి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలుతెలిపారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రం మీదుగా వెళ్తున్న సాయిని మల్లేశం ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా సాయిని మల్లేశం నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షి స్తూ,పనిచేసే ప్రతి సామాన్య కార్యకర్తకు సాయిని మల్లేశం ఒక ఇన్స్పిరేషన్ నాయకుడు అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, నాయకులు పన్యాల శ్రీధర్ రెడ్డి లు అభివర్ణించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఘనత ఈటల రాజేందర్‌దే

ఎంత తప్పుడు ప్రచారం చేసినా ఈటల కృషిని ప్రజలు మరిచిపోరు

డబుల్ బెడ్ రూం ఇళ్లలో పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చేయాలి

ప్రభుత్వానికి కమలాపూర్, గూడూరు సర్పంచుల విజ్ఞప్తి

కమలాపూర్: ప్రభాత వార్త:





హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంపై కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్ స్పందించారు. ఈ ఇళ్ల నిర్మాణానికి అసలైన ఘనత మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కే దక్కుతుందని వారు స్పష్టం చేశారు.

"ఈటల చొరవతోనే 402 ఇళ్లు సాకారమయ్యాయి

కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, "కమలాపూర్ మండలంలో ఈరోజు 302 ఇళ్లు, గూడూరులో 50 ఇళ్లు, మర్రిపల్లిగూడెంలో 50 ఇళ్లు అంటే మొత్తం 402 డబుల్ బెడ్‌రూమ్‌లు లబ్ధిదారుల చేతికి వస్తున్నాయంటే అందుకు కారణం అప్పటి ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ కృషే. 2018-19లో హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈటలే ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి ఈ ఇళ్లను మంజూరు చేయించారు. స్థలాలు ఎంపిక చేయడం నుంచి పనులు మొదలుపెట్టడం వరకు ఆయనే స్వయంగా పర్యవేక్షి ంచారు" అని గుర్తు చేశారు.

తప్పుడు ప్రచారాలతో చరిత్రను చెరిపేయలేరు

ఈరోజు ఎవరు వచ్చి పట్టాలు ఇచ్చినా, ఎన్ని ఫోటోలు దిగినా చరిత్రను మార్చలేరు. ప్రభుత్వాలు మారొచ్చు, నాయకులు మారొచ్చు కానీ పని చేసిన వ్యక్తిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు. ఎవరు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, ఈటల రాజేందర్ పేదల కోసం చేసిన కృషిని కమలాపూర్ ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు" అని ఆయన అన్నారు.

లబ్ధిదారులకు నిజం తెలుసు

గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ, "మా గూడూరు గ్రామంలో ఉన్న 50 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తిగా ఈటల రాజేందర్ హయాంలోనే మంజూరై నిర్మాణం జరిగాయి. నిధులు తీసుకొచ్చి పనులు స్పీడ్‌గా చేయించింది ఆయనే. కాబట్టి ఈ 50 ఇళ్ల క్రెడిట్ పూర్తిగా ఈటల రాజేందర్‌కే దక్కుతుంది. ఇవాళ రాజకీయాల కోసం ఎవరు క్రెడిట్ కొట్టేసుకున్నా నిజం మాత్రం మారదు" అని స్పష్టం చేశారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ఇళ్లు ఇచ్చినందుకు సంతోషమే అయినా, ఇంకా చాలా పెండింగ్ పనులు ఉన్నాయని సర్పంచులు కోరారు. "2బిహెచ్‌కె కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, మంచినీటి సౌకర్యాలు ఇంకా పూర్తి కాలేదు. ఈటల అప్పుడే 1 కోటి 70 లక్షలతో బస్ స్టాండ్‌కు కూడా నిధులు ఇచ్చారు. ఆ పనులు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు పూర్తిస్థాయి న్యాయం చేయాలి" అని వారు ప్రభుత్వాన్ని కోరారు.

రాజకీయాలకు అతీతంగా పేదలకు మేలు కోసం పని చేయాలి

ఇది ఏ పార్టీ ఇల్లు కాదు, ఇది పేదవాడి ఇల్లు. ఎవరు కట్టించినా సంతోషమే. కానీ క్రెడిట్ కోసం వేదికలపై గొడవలు పడి 400 మంది లబ్ధిదారులను అవమానించడం సరికాదు. రాజకీయాలు పక్కన పెట్టి, ఎవరు మొదలుపెట్టినా పూర్తి చేసి ఇవ్వడమే నిజమైన నాయకత్వం" అని ఇద్దరు సర్పంచులు సంయుక్తంగా పేర్కొన్నారు.

యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ డిమాండ్ చేశారు.జమ్మికుంట మండల డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు ఎలుక సాయి కిరణ్ అధ్యక్షతన స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీలను నమ్మి రాష్ట్రంలో మార్పు కోసం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున కష్టపడ్డారని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారు.ఇటీవల హైడ్రా కేవలం 150 పోస్టుల కోసం నిర్వహించిన నియామక ప్రక్రియకు వేలాది మంది నిరుద్యోగులు పోటీ పడటం రాష్ట్రంలో ఉద్యోగాల కోసం యువత ఎంత తీవ్రంగా ఎదురుచూస్తున్నారో తెలియజేస్తోందన్నారు. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై లాఠీచార్జి చేయడం అత్యంత బాధాకరమైన విషయమని, ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసు చర్యలు కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, కానీ ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య మాత్రం చాలా తక్కువగా ఉండటంతో యువత తీవ్ర నిరాశకు గురవుతోందన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. యువతను కేవలం ఎన్నికల సమయంలో హామీలతో ఆకట్టుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువత హక్కుల కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని, ఉద్యోగాల భర్తీ కోసం యువతను సంఘటితం చేసి భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపడతామని నరేష్ పటేల్ తెలిపారు.ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు జేస్వంత్,అబ్రార్.మండల నాయకులు బాను,సిద్ధార్థ్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణవ్ రీల్స్ లీడర్... కౌశిక్ రెడ్డి రియల్ హీరో...

-బండ శ్రీనివాస్ తీవ్ర విమర్శలు

జమ్మికుంట/హుజూరాబాద్,ప్రభాతవార్త:నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు వొడితల ప్రణవ్ ప్రజాసేవను గాలికి వదిలేసి, రాజకీయ నటనకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రణవ్ రీల్స్ లీడర్... కౌశిక్ రెడ్డి రియల్ హీరో... అని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం బిఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, పరామర్శలను సైతం ఆయన ఫొటోలు, వీడియోల ప్రచారం కోసమే వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సొంత పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లే ఆయన వెంట లేకపోవడం ప్రణవ్ నాయకత్వంపై ఉన్న అసంతృప్తికి నిదర్శనమన్నారు.తమ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి రీల్స్ నాయకుడు కాదని, ఆపదలో ఉన్నవారికి ఇంటి పెద్దకొడుకులా అండగా నిలిచే ఖిరియల్ హీరోఖి అని బండ శ్రీనివాస్ కొనియాడారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు కౌశిక్ రెడ్డి అత్యంత నమ్మకమైన సైనికుడిగా నిరంతరం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. ఆయన ఒక్క పిలుపునిస్తే హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు సైన్యంలా కదలివస్తాయన్నారు.గాంధీ భవన్‌లో కనీస గుర్తింపు లేని ప్రణవ్.. వెంట ప్రజాప్రతినిధులు ఎవరూ లేకుండానే కొంతమందితో నియోజకవర్గంలో తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ఆయన వ్యవహారశైలిని అర్థం చేసుకుని దూరం పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రణవ్ తన రాజకీయ నటనను కట్టిపెట్టి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, లేకుంటే హుజూరాబాద్‌లో కాంగ్రెస్ మరింత బలహీనపడటం ఖాయమని బండ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, రాజాపూర్ సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



కౌశిక్ రెడ్డి దొంగ డ్రామాలు ఆపకపోతే రాళ్ల దెబ్బలు తప్పవు

-వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



"గురివింద గింజ తన కింద నలుపు ఎరగనట్లు".. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా అధికారంలో ఉండి కూడా నియోజకవర్గ ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు పంచడంలో పూర్తిగా విఫలమైన పాడి కౌశిక్ రెడ్డి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దొంగ డ్రామాలు ఆడుతున్నారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కౌశిక్ రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజల నుంచి రాళ్ల దెబ్బలు తప్పవని హెచ్చరించారు.రెండున్నరేళ్ల అధికారంలో ఉండి పేదలకు ఇళ్లు ఎందుకు పంచలేదో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. 2017లో నగం కట్టి వదిలేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రుల సహకారంతో నిధులు మంజూరు చేయించి గృహ ప్రవేశాలు చేస్తుంటే.. అది చూసి తట్టుకోలేక కౌశిక్ రెడ్డి ప్రజలకు ఇళ్లు దక్కకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పదే పదే అబద్ధాలు ప్రచారం చేస్తే అదే నిజం అవుతుందనే భ్రమలో ఎమ్మెల్యే ఉన్నారని, సోషల్ మీడియాలో సోకులు తప్ప ప్రజల బాగోగులపై ఆయనకు కనీస ధ్యాస లేదని ఎద్దేవా చేశారు.తాము నిత్యం మంత్రులు, అధికారులతో చర్చిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు శ్రమిస్తుంటే, కౌశిక్ రెడ్డి మాత్రం మంత్రుల ముందు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ హుజూరాబాద్ పరువు తీస్తున్నారని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా హుందాతనంగా వ్యవహరించాల్సింది పోయి, సంక్షేమానికి వ్యతిరేకంగా పనిచేయడం సిగ్గుచేటన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ముమ్మాటికీ కాంగ్రెస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. త్వరలోనే జమ్మికుంట, హుజూరాబాద్, బూజునూర్ గ్రామాల్లో నిర్మించిన ఇళ్లకు నిధులు కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో పాటు, అన్ని సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశురాం, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ స్వప్నసదానందం, వైస్ చైర్మన్ సత్తి రెడ్డి, డైరెక్టర్లు, మహిళ మండల అధ్యక్షురాలు స్వప్న, మహిళా నాయకురాళ్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చల్లూరు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

వీణవంక, ప్రభాత వార్త:





వీణవంక మండలములోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజగోపాల్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రోగుల నమోదు, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు.అంతే కాకుండా ఎఎన్‌సి రిజిస్ట్రేషన్ లు,ప్రభుత్వ పరంగా ఆస్పత్రిలో ప్రసవాలను పెంచేలా చర్యలు చేపట్టాలని వైద్యులతో పాటు సిబ్బందిని ఆదేశించారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

సమాధుల స్థలం అభివృద్ధి, క్రిస్టియన్ భవన్ ఏర్పాటుకు చర్యలు

ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ హామీ

గోదావరిఖని, ప్రభాత వార్త:



క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ఎన్‌టీపీసీలోని యెరూషలేము ప్రార్థన మందిరంలో చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్ (సీపీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్టర్స్ కాన్ఫరెన్స్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ ప్రతినిధులతో మాట్లాడిన మనాలి ఠాకూర్.. ప్రధానంగా సమాధుల స్థలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించడంతోపాటు, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే క్రిస్టియన్ భవన్ ఏర్పాటుకు కూడా అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని క్రైస్తవులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.కాన్ఫరెన్స్ సందర్భంగా మనాలి ఠాకూర్ చేతుల మీదుగా చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్ (సీపీఎఫ్) లోగోను ఆవిష్కరించారు. అనంతరం సీపీఎఫ్ కమిటీ సభ్యులు, సలహాదారులు ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.కార్యక్రమంలో సీపీఎఫ్ అధ్యక్షుడు రెవ. డా. ఎం. ప్రకాష్, ఉపాధ్యక్షుడు పాస్టర్ ఇంజం డేవిడ్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ జి. థామస్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్, కోశాధికారి పాస్టర్ ఎల్. రాజేష్ పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు పాస్టర్లు ఇశ్రాయేల్, సమూయేలు, అభిషేక్ పాల్, ఎలీషా హాజరయ్యారు.సీపీఎఫ్ గౌరవ సలహాదారులు పాస్టర్లు లాజరస్, జాన్ పాల్, క్రీస్తుదాసు, సమూయేలు, రామగుండం నియోజక వర్గానికి చెందిన పలువురు పాస్టర్లు, పెద్దపల్లి జిల్లా నుంచి వచ్చిన పాస్టర్లు సమావేశంలో పాల్గొన్నారు. క్రైస్తవ సమాజానికి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించారు.

యువత నైపుణ్యాలకు తగిన ఉద్యోగాలు కల్పించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యం

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

2,872 మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యువతలోని నైపుణ్యాలు, విద్యార్హతలకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన ధ్యేయమని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గడిచిన ఏడాది కాలంలో వివిధ ప్రభుత్వ శాఖలు, శిక్షణా సంస్థలు మరియు ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,872 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ఇందులో జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా 904 మంది, టాస్క్ నుండి 979 మంది, ఐటీఐ ద్వారా 924 మందితో పాటు ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ ద్వారా 23 మంది, టాటా లైఫ్ సైన్సెస్ ద్వారా 25 మంది, గోప్లై ద్వారా 17 మంది కొలువులు సాధించారని వివరించారు. కేవలం శిక్షణకే పరిమితం కాకుండా, పరిశ్రమలతో సమన్వయం చేసుకుంటూ నేరుగా ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ మేళాలు, క్యాంపస్ నియామకాలను మరిన్ని నిర్వహించి జిల్లా యువతకు స్థానికంగానే ఉపాధి మార్గాలు విస్తృతం చేస్తామని చెప్పారు. ఈ దిశగా కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటారు. ఇటీవల సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి 9 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు ఎంపికయ్యారు.11 సంవత్సరాల బాలుర విభాగంలో ఏ. అనంత్ బంగారు పతకం సాధించాడు. 13 సంవత్సరాల బాలబాలికల విభాగంలో టి. అభిజ్ఞశ్రీ బంగారు పతకం, వి. మనోభిరం రజత పతకం, రిదీష్ నందన్ కాంస్య పతకం సాధించారు.15 సంవత్సరాల బాలికల విభాగంలో ఈ. వర్షిత బంగారు పతకం, ఎస్. సాత్విక రజత పతకం సాధించారు. 17 సంవత్సరాల బాలికల విభాగంలో కే. మనస్విని బంగారు పతకం, హరిణి, కావ్య కాంస్య పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్య నారాయణను అభినందించారు.క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు.క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పాఠశాల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు విద్యపై పెరుగుతున్న ప్రజా విశ్వాసం

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతోందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని, గత విద్యా సంవత్సరంలో 31,140 మంది ఉండగా, 2026 27 విద్యా సంవత్సరానికి ఆ సంఖ్య 32,639కి చేరిందని తెలిపారు. అదనంగా 1,499 మంది (4.82 శాతం) విద్యార్థులు చేరడం ద్వారా విద్యార్థుల ప్రవేశాల పెరుగుదలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సంఖ్యను మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, ఈ విజయంలో భాగస్వాములైన విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను, పాఠశాల సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

మంథని సీనియర్ అసిస్టెంట్ జయ ప్రకాశ్ సస్పెన్షన్

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చర్యలు

పాలనలో పారదర్శకత లేకపోతే సహించేది లేదు: కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఆర్థిక ఆరోపణలు, విధుల నిర్వహణలో తీవ్ర నిరక్ష్యం వహించిన మంథని మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.ఎన్. జయ ప్రకాశ్‌ను సస్పెండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చర్యలు తీసుకున్నారు. ఇటీవల మంథనిలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ప్రాథమిక విచారణ జరిపి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ప్రాథమికంగా తేలడంతో సీసీఏ రూల్స్ ప్రకారం సస్పెన్షన్ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. విచారణ పూర్తయ్యే వరకు ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లవద్దని సూచించారు. ప్రభుత్వ విధుల్లో పారదర్శకత, అంకితభావం ఉండాలని, ప్రజా ఫిర్యాదులను నిరక్ష్యం చేస్తే ఎంతటి వారిపై అయినా శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరాముల లక్ష్మణ్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల నూతన విద్యాధికారిగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీరాముల లక్ష్మణ్ మంగళ వారం బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఎస్. లక్ష్మణ్ మాట్లాడుతూ మండలంలో గుణాత్మక విద్య సాధించడానికి అందరూ ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో నూతన బాధ్యతలను స్వీకరించిన ఎంఈఓ లక్ష్మణ్ వివిధ సంఘ బాధ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారిణి కే.సరస్వతి,పిజిహెచ్ఎం సంఘ బాధ్యులు కే.రవీందర్, రాగమయి, డి.రమేష్, ఆర్.మహేష్,బి.ప్రవీణ్, పి.ముత్యం రావు, ఏ.రా జయ్య, కె.శ్రీనివాస్, పి.లచ్చయ్య,ఎన్.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్,వ్యాస కృష్ణ, సిహెచ్.గణేష్,ఆర్.శంకర్, బి.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు డి. బాల య్య,ఏ.యోగేంద్ర ప్రసాద్,కె. రాజశేఖర్ రెడ్డి, టి.అశోక్‌రాజ్, ఉపాధ్యా యులు బి. నరసింహస్వామి, ఏ.రాజు,ఎమ్మార్సీ సిబ్బంది కే. ప్రియాంక, కే.మధు,ఎస్. తిరుమల, ఎస్.సతీష్,ఎం.బాలయ్య పాల్గొన్నారు. స్థానిక నాయకులు మాజీ ఏంసిచైర్మన్ పాఠకుల అనిల్,వార్డ్ సభ్యులు మేర శ్రీనివాస్,ఎండి.అంకుష్ పాల్గొని ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

చేయూత పింఛన్లకు అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి పురపాలక సంఘం చైర్మన్ మల్లయ్య, కమిషనర్

పింఛన్ల అర్హత నియమాలను ప్రకటించిన అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రజలు చేయూత పింఛన్ల కోసం ఆగస్టు 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పురపాలక సంఘం చైర్మన్ మల్లయ్య, కమిషనర్ కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రతీ కేటగిరీకీ అవసరమైన పత్రాలను సమర్పించి లబ్ధి పొందాలని వారు సూచించారు. వితంతువులకు 18 ఏళ్ల పైబడి భర్త మరణ ధృవీకరణ పత్రం ఉండాలని, ఒంటరి మహిళలకు 18 ఏళ్ల నిండి కనీసం ఏడాది విడిపోయినట్లు తహసీల్దార్ నివేదిక అవసరమని పేర్కొన్నారు. పెళ్లి కాని మహిళలకు పట్టణాల్లో 35 ఏళ్ల నిండి వార్డు ఆఫీసర్ సర్టిఫికేట్ ఉండాలన్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్, కల్లు గీత మరియు చేనేత కార్మికులకు 50 ఏళ్ల నిండి శాఖాపరమైన గుర్తింపు పత్రాలు ఉంటే పింఛన్ మంజూరవుతుందని వెల్లడించారు. లబ్ధిదారులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని ఆగస్టు 31 లోగా అవసరమైన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మెకానిక్ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

ఘనంగా ముగిసిన టూ వీలర్ మెకానిక్‌ల శిక్షణ కార్యక్రమం



పెద్దపల్లి, ప్రభాతవార్త: మెకానిక్ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య స్పష్టం చేశారు. టూ వీలర్ మెకానిక్‌ల సంక్షేమానికి పెద్దపల్లి మున్సిపాలిటీతో పాటు ప్రభుత్వం తరఫున పూర్తి అండదండలు ఉంటామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన టూ వీలర్ మెకానిక్‌ల ఉచిత శిక్షణ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. మెకానిక్ సంఘం భవనం కోసం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణ రావుతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా చూస్తానని పేర్కొన్నారు. పావు శతాబ్ద కాలంగా తనపై నమ్మకంతో గౌరవ అధ్యక్షునిగా కొనియాడుతున్న మెకానిక్ సోదరుల రుణం తీర్చుకుంటానన్నారు. మెకానిక్‌లకు అవసరమైన ఆధునిక సాంకేతిక శిక్షణ ఇలాంటి కార్యక్రమాల ద్వారా లభించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ సంఘం బాధ్యులు, సభ్యులు మున్సిపల్ చైర్మన్‌ను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

చొప్పదండి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

– నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తికి రూ.20కోట్లు మంజూరు
– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి ఇక్కడి భూములను సస్యశ్యామలం చేస్తామని, రైతుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం గంగాధర మండలం మధురానగర్ వద్ద నారాయణపూర్ కుడికాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపూర్ గుడి కాలువను 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి 90 శాతం పనులను పూర్తి చేసిందని గుర్తు చేశారు. 2014లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుడి కాలువ నిర్మాణ పనులను నిరక్ష్యం చేసిందన్నారు. పదేళ్ల కాలంలో కుడి కాలువలో తట్టెడు మట్టి తీయలేదని ఎద్దేవ చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణపూర్ ప్రాజెక్ట్, కాలువలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూసేకరణ కోసం రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. అలాగే నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధి, కుడి ఎడమ కాలువల పూర్తి కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటే ప్రాజెక్టు పనులను అడ్డుకుంటూ బిఆర్ఎస్ నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఎవరు ఎన్ని రాజకీయాలు చేసినా నారాయణ పూర్ ప్రాజెక్టుతో పాటు, అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తి చేసి గంగాధర మండలంతో పాటు, బోయినపల్లి మండలానికి సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీ ఈ సుమతి దేవి, ఎస్ ఈ సంత ప్రకాష్,ఈ ఈ బాలకృష్ణ, డి ఈ ఈ,ఏ ఈ ఈ,లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, బుచ్చయ్య,సత్తు కనకయ్య,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచులు రామిడి రాజిరెడ్డి,పడాల భాగ్యలక్ష్మి రాజన్న,వేముల భాస్కర్,రాచమల్ల రవి,బీర్ల ఆనంద్,బాసవేని శ్రీనివాస్,గుండవేని లావణ్య తిరుపతి,కోలేపాక కవిత మల్లేష్,గుండెల్లి పద్మ మల్లేష్,ఆరే తేజశ్రీ రాజశేఖర్,గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,చిందం ఆంజనేయులు,కడారి రేణుక కనకయ్య , మహిళా కాంగ్రెస్ నాయకులు చిరుత మంగ,తోట సంధ్య,కాంగ్రెస్ నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,గుజ్జుల బాపు రెడ్డి,వేముల అంజి,పెంచాల చందు,దాతు అంజి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

13 నుండి కొండగట్టులో శ్రావణ సప్తాహ ఉత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 13 నుండి 19 వరకు శ్రావణ సప్తహ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు కొండగట్టు ఆలయ ఈవో ఆంజనారెడ్డి తెలిపారు,ఏడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారికి విశేషమైన అభిషేకాలు, ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించనున్నట్లు, అత్యంత పవిత్రమైన శ్రావణమాసంలో జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విశేషపూజా కార్యక్రమాల వివరాలు : ఈనెల 13నుండి19 వరకు ఆలయంలో ప్రతిరోజుశ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చన, పట్టువస్త్రాలంకరణ,శ్రీ వెంకటేశ్వర స్వామి, అమ్మవారి ఆలయంలో పంచామృత అభిషేకాలు,కుంకుమార్చన, ఓడి బియ్యం సమర్పణ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవ, సప్తహ ఉత్సవాల చివరి రోజు



108 అష్టోత్తర కలశాభిషేకం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి గరుడ వాహన సేవతో పాటు, ఆలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

వైకుంఠధామానికి నీటి సౌకర్యం ఏర్పాటు

రామడుగు,ప్రభాతవార్త:



మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోని వైకుంఠధామానికి నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా గ్రామ పంచాయతీకి సంబంధించిన ఓపెన్ బావి నుండి వైకుంఠధామానికి నీటి సౌకర్యాన్ని మంగళవారం నాడు స్థానిక సర్పంచ్ ఎలకపల్లి దేవమ్మ లచ్చయ్య ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

ఆశీరెడ్డి పల్లెలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

చందుర్తి ,ప్రభాతవార్త:

చందుర్తి మండలం ఆశీరెడ్డిపల్లి గ్రామంలో100 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను గ్రామసర్పంచి బోజ్జు మల్లేశం మంగళవారం ప్రారంభించారు. రైతులు, గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని 100 కేవీ సామర్థం గల ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలోని రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూలే మహేందర్ రెడ్డి,వార్డు సభ్యులు బొజ్జ దేవయ్య, బొల్లి లింగయ్య,విద్యుత్ శాఖ ఏఈ పృథ్వి,లైన్ మెన్ కనకయ్య, రైతులు బొజ్జ రాములు,బొజ్జ మహేందర్,బొజ్జ రాజయ్య,ఎక్కలదేవి గంగరాజు,బొల్లి రాజమల్లయ్య. గ్రామస్తులు పాల్గొన్నారు.

పెరుమాండ్ల మల్లయ్య నేత్రాలు సజీవం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం కు చెందిన పెరుమాండ్ల మల్లయ్య(59) గుండెపోటుతో మరణించగా అమరగోని సతీష్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కొల్లూరి జితేందర్ నేత్రదానం పై అవగాహన కల్పించి వారు వారి కుమారుడు పెరుమాండ్ల రవి అనుమతితో పెరుమాండ్ల మల్లయ్య నేత్రాల ను వాసన్ ఐ కేర్ ఆసుపత్రి టెక్నీషియన్ చందు ద్వారా మంగళవారం సేకరించి హైదరాబాదులోని వాసన్ ఐ కేర్ ఐ బ్యాంక్ కు తరలించారు. ఈ సందర్భంగా చొప్పదండి లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్మన్,జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్ మాట్లాడు తూ వీరి నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, వారు భౌతికంగా మరణించినా వారి నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భం గా పుట్టెడు దుఖంలోనూ ఉదారత చాటిన మృతుడి కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపినేత్రదాత స్వర్గీయ పెరుమాండ్ల మల్లయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో అమరగోని సతీష్, సంపత్, హరీష్, శ్రీకాంత్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి మార్కెటింగ్ చైర్మన్, జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:

బోయిన్‌పల్లి మండలం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మహనీయుల స్ఫూర్తి తో ముందుకు వెళ్ళాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణేష్,వంశీ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

నూతన ఎరువుల యాప్ అందుబాటులోకి

– మండల వ్యవసాయ అధికారి మమత

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలోని రైతువేదిక లో మండల రైతులకు 13 ఆగస్టు 2026 తారీకు నుంచి నూతన ఎరువుల యాప్ అందుబాటు లోకి వస్తున్నదని మండల వ్యవసాయ అధికారి మమత పేర్కొన్నారు. రైతులు యూరియానే కాకుండా మిగతా అన్ని రకాల ఎరువులను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా బుక్ చేసుకుని అట్టి ఎరువుల డీలర్ల వద్ద కొనుగోలు చేయాల్సి ఉంటుంది అని సమావేశంలో తెలిపారు. దీనిలో భాగంగా చొప్పదండి రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. చొప్పదండి మమత, ఎ ఇ ఒ లు రమ్యజ్యోత్స్న, సంపత్ తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మై భారత్ వాలంటీర్ గా చల్లా అనూష్ ఎంపిక

యువతను సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తా: చల్లా అనూష్

చొప్పదండి,ప్రభాతవార్త:



మై భారత్ వాలంటీర్‌గా చొప్పదండి–చిగురుమామిడి బ్లాక్‌కు చల్లా అనూష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో చల్లా అనూష్ మాట్లాడుతూ తనను మై భారత్ వాలంటీర్‌గా ఎంపికయ్యేలా ప్రోత్సహించి, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఎంతో ప్రోత్సాహం, సహకారం అందించిన డివైఓ గోలి తిరుపతి రెడ్డి , డిజి నామినీ ప్రవీణ్ రెడ్డికి, హరికాంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మై భారత్ వేదికగా యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, దేశ అభివృద్ధిలో యువత పాత్రను మరింత బలోపేతం చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని చల్లా అనూష్ తెలిపారు. యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, సమాజ సేవలో మరింత మంది యువతను భాగస్వామ్యం చేసేలా కృషి చేస్తానని అనూష్ పేర్కొన్నారు.

గురుకుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ పాలకవర్గానికి వినతి

-స్పందించిన పాలకవర్గం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి సునీల్, మెంబర్స్ తో కలిసి మున్సిపల్ మేనేజర్ పాలకవర్గ సిబ్బందికి ఇక్కడి సమస్యల గురించి వారి దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. చొప్పదండి హాస్టల్ చుట్టూ పలు సమస్యలు మట్టి రోడ్డు పైకి వచ్చిన చెట్టు కొమ్మలు తొలగించాలి, మట్టి రోడ్డుపై ఉన్న గుంతలను మొరం పోసి నింపాలి, హాస్టల్ కి వెళ్లే దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. చొప్పదండి మున్సిపల్ సిబ్బంది, పాలకవర్గం సిబ్బంది వెంటనే స్పందించి అక్కడి సమస్యను పూర్తి చేస్తాము అనిచొప్పదండి మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, వడ్లూరి శ్రీనివాస్, కొత్త గంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మెంబర్స్ బి.రాజేష్, పిట్ట భూమయ్య, చిలక సత్తయ్య, జువ్వాజి దేవేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా జోగిని పల్లి సంతోష్ కుమార్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త:





బోయిన్‌పల్లి మండలం లోని నీలోజి పల్లి,కోదురు పాక గ్రామాలలో ఘనంగా మాజీ రాజ్యసభ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ రోహిణి , మాజీ లోక్ సభ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మాధవి ల వివాహ వార్షికోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యం లో నిర్వహించారు. నీలోజీ పల్లి నుండి కరీంనగర్ వెళ్ళు ప్రధాన రహదారి పై వందలాది మొక్కలు గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో నాటారు. కోదురు పాక గ్రామం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ జడ్పీటీసీ ఉమా కొండయ్య, మాజీ జడ్పీటీసీ కొంకటి లచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్, మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్, దేశాయిపల్లె సర్పంచ్ భాగ్యలక్ష్మి-శ్రీనివాస్ రెడ్డి, కొంకటి శేఖర్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నీలోజిపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు గూడ బాలకిషన్, ఉపసర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు ఉమ్మారెడ్డి శైలజ అనిల్ రెడ్డి, గూడ రమ్యశ్రీ బాలకిషన్, ఆవుల కవిత మల్లయ్య, కుడుకల శ్రీకాంత్ గ్రామ పెద్దలు గోనె అనంతరెడ్డి, జక్కని లక్ష్మీనారాయణ, ఎర్ర మల్లయ్య, ఎర్ర ప్రతాప్ రెడ్డి, తిమ్మాపురం సతీష్, కొనుకటి చంద్రయ్య, ఎల్ల లింగారెడ్డి, పెంతల బాల్ రెడ్డి, పెంతల రాజు, అనుముల దేవయ్య, చెంచు సంపత్, ఎల్ల కిషన్ రెడ్డి, అనుముల నాగరాజు, కడుదుల తిరుపతి, అనుముల రాజు,కొనుకటి మల్లికార్జున్, గూడ రమేష్, కొనుకటి మహేందర్, ఆవుల రాములు,మస్కు నాగరాజు,అనుముల శ్రీనివాస్, ఎర్ర సతీష్, ఆవుల లక్ష్మణ్, అనుముల రాంరెడ్డి, కొండాపురం మల్లయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్, సింగిరెడ్డి మల్లయ్య, సింగిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర పెద్ద కిషన్,ఎర్ర కిషన్, ఆవుల నాగరాజు,అనుముల మల్లయ్య,కొనుకటి తిరుపతి (రాములు),ఆవుల రాజేశం ,ఆవుల రాజు,కొనుకటి అంజనకుమార్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు,గ్రీన్‌ఇండియా ఛాలెంజ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ జడ్పీటీసీ ఉమా కొండయ్య,మాజీ జడ్పీటీసీ కొంకటి లచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్,మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్, దేశాయిపల్లె సర్పంచ్ భాగ్యలక్ష్మి-శ్రీనివాస్‌రెడ్డి,కొంకటి శేఖర్,మాజీసర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆపరేటర్ లేక నిలిచిపోయిన ధరణి సేవలు

– ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు

చందుర్తి ,ప్రభాతవార్త:



చందుర్తి తాహాసిల్దార్ కార్యాలయంలో ఆపరేటర్ లేక ధరణిసేవలు రిజిస్ట్రేషన్ లు నిలిచిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ధరణి ఆపరేటర్లను తొలగించడంతో వారం రోజుల నుండి రిజిస్ట్రేషన్ లు నిలిచిపోయాయి. కాంటాక్ట్ పద్ధతి పైన తాహాసిల్దార్ కార్యాలయంలో ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారిని తొలగించారు. దీంతో రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చందుర్తి. రుద్రంగి రెండు మండలాలకు కలిపి ఒకే ఆపరేటర్ ఉండడంతో కొన్ని రోజుల నుండి వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న ఆపరేటర్ ను తొలగించడంతో రిజిస్ట్రేషన్ల సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కాంటాక్ట్ పద్ధతి పైన పనిచేస్తున్న వారిని ప్రభుత్వం తొలగించి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ హోదాలో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ కల్పించి రిజిస్ట్రేషన్లు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు.ఈ విషయమైనా చందుర్తి తాహసిల్దార్ భూపతి ని ప్రభాతవార్త వివరణ కోరగా కాంటాక్ట్ పద్ధతి పైన పనిచేస్తున్న ఆపరేటర్ ను ప్రభుత్వం తొలగించిందని జూనియర్ అసిస్టెంట్ కు రిజిస్ట్రేషన్ ల పైన శిక్షణ ఇచ్చారని డిజిటల్ కీ రాగానే రిజిస్ట్రేషన్ లు ప్రారంభిస్తామన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రధీప్ ను సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన వరదవెల్లి గ్రామానికి చెందిన నీరటి ప్రధీప్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం క్యాంపు కార్యాలయంలో సన్మానించి అభినందించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనిఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కాగా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి ప్రధీప్ కృతజ్ఞతలు తెలిపారు.

మూడపల్లి లో పోచమ్మ తల్లికి బోనాలు

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోరెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో రెడ్డి సంఘం వారు ఐక్యతతో పోచమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు బద్దం భాస్కర్‌రెడ్డి.మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణాల లావణ్య రవీందర్‌రెడ్డి నాయకులు బాణాల మల్లారెడ్డి.బద్దం అనంతరెడ్డి.బద్దం బాపు రెడ్డి.బద్దం స్వామిరెడ్డి.బద్దం రేణుక. బద్దం భాగ్యలక్ష్మి. బద్దం అనిత. చందుర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు బద్దం తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సంఘ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు,

చందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నిక

చందుర్తి : ప్రభాతవార్త:

చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుల జాబితాను మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ మంగళవారం ప్రకటించారు. ఆనంతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా బుర్ర రవి, ఆశిరెడ్డిపల్లి అధ్యక్షులుగా కొలిపాక బాపురెడ్డి, బండపల్లి అధ్యక్షులుగా లింగంపెల్లి బాబు, చందుర్తి అధ్యక్షులుగా దారం రామచంద్రం ఎంపికయ్యారు. అలాగే దేవుని తండాకు అజ్మీర తిరుపతి, జోగాపూర్ కు ఎండి. సలీం, కట్టలింగంపేట కు ఎల్ల దశరథం, కిష్టంపేట కు పోతుగంటి రఘుపతి.కొత్తపేట అధ్యక్షుడిగా దాసరి గంగమల్లయ్య, లింగంపేట కు ఇందూరి రాజు, మర్రిగడ్డకు సంకోజి హరీష్, మల్యాలకు పోంచెట్టి వెంకటేష్, మూడ పల్లికి పుల్కం లచ్చయ్యలకు బాధ్యతలు అప్పగించారు. నర్సింగపూర్ గ్రామానికి చింతకుంట బాపయ్య, రామన్నపేటకు బొడ్డు శంకర్, రామారావుపల్లికి ఆది గోవర్ధన్, సనుగులకు జవ్వాజి నాగరాజు, తిమ్మాపూర్ కు రామిడి నరేష్, ఎన్గల్ గ్రామానికి పసుల ప్రణయ్ లను గ్రామ శాఖ అధ్యక్షులుగా ప్రకటించారు.

వేములవాడ వార్త

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చందుర్తి ,ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈసరి శివ సాయి కి గత ఆరు నెలల క్రితం చేతికి ఆపరేషన్ కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి. (సీఎం రిలీఫ్ ఫండ్) నుండి ఒక లక్ష రూపాయలు మంజూరు కాగా చెక్ ను శివ సాయి తండ్రి ఈసరి ఆనందంకు ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా శివ సాయి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్,సర్పంచ్ బొజ్జ మల్లేశం,ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి గ్రామ నాయకులు కొలిపాక బాబు రెడ్డి,కట్కూరి వెంకటేష్. భూమరాజు, నడెళ్ల నాగరాజు,కోల రాజు,ఇల్లందుల లింబాద్రి, గంగుల శంకర్,బొజ్జ గంగాధర్,కట్కూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ పంట కు రైతులు మొగ్గు చూపాలి

బోయిన్ పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ లో దిగుబడి కి వచ్చిన ఆయిల్ పంట ను వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరిశీలన చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు ఉంటాయి అని అనేక రాయితీలు రైతులు పొందవచ్చు అని తెలిపారు.ఎవరైనా ఆసక్తి ఉన్న వాళ్ళు వ్యవసాయశాఖ ను ఫ్రీ యూనిక్ ఇండియ లిమిటెడ్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, వ్యవసాయ అధికారి ప్రణీత,జిల్లా ఉద్యాన వన అధికారి శరత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గా బాబు

చందుర్తి ,ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా లింగంపల్లి బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాబు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం. నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, ఎండి.అజిమ్, ఇసాక్, అస్వర్, అంబాల దాను. కుమ్మరి లచ్చయ్య.కుమ్మరి స్వామి.గడ్డం అనిల్.గడ్డం రాజిరెడ్డి. మ్యాకల హన్మతు. నర్సయ్య. రాజేష్. న్యాత సుమన్ పాల్గొన్నారు.

విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చక్కటి భవిష్యత్తును నిర్మించుకోవాలి

పిల్లల పెంపకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

గోదావరిఖని ఏసిపి మడత రమేష్

రామగిరి ప్రభాతవార్త:





విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చక్కటి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని,పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల తప్పిదాలు లేకుండా వీరిపై పర్యవేక్షణ ఉండాలని, దీనిని ఒక బాధ్యతగా భావించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బి, విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిలుగా ఏసిపి, మడత రమేష్ సింగరేణి సంస్థ ఆర్ జి త్రి జిఎం, సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు జిఎం కొలిపాక నాగేశ్వరరావు లుహజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలపై నిత్యం కన్నేసి ఉంచాలన్నారు. ముఖ్యంగా వీరి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. పిల్లలు తప్పు చేస్తే సమర్థించ వద్దు అన్నారు. విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలే తప్ప ఇతర వ్యవహారాల్లో తలదూర్చవద్దు అన్నారు. పిల్లలు తల్లిదండ్రులను చట్టం ముందు దోషులుగా నిల్చుండేలా చేయవద్దని హితువు పలికారు. ముఖ్యంగా డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని సాధించుకునేందుకు రహదారి ఏర్పాటు చేసుకోవాలే తప్ప గతి తప్పరాదు అన్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకోని చక్కటి భవిష్యత్తును పొందాలని సూచించారు. మంథని జేఎన్టీయూ కళాశాలకు మంచి పేరు ఉందని, దీన్ని అదే విధంగా కొనసాగించాలన్నారు. కళాశాల చుట్టు ప్రక్కల పరిసరాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం, ఉదయ్ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండన్స్, క్రెడిట్స్, పరీక్షలు, సబ్జెక్టులపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

ఆయిల్‌పామ్‌లో శాస్త్రీయ యాజమాన్యంతో అధిక దిగుబడి

–హార్టికల్చర్ అధికారి జ్యోతి

రామగిరి ప్రభాతవార్త



ఆయిల్ ఫామ్‌లో శాస్త్రీయ యజమాన్యంతో అధిక దిగుబడి సాధించవచ్చని మంథని డివిజన్ హార్టికల్చర్ అధికారి ఏ, జ్యోతి అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన రైతు పందిళ్ల రాయమల్లు తన రెండు ఎకరాల విస్తీర్ణంలో గత నాలుగు సంవత్సరాలుగా ఆయిల్‌పామ్ సాగు చేస్తుండగాఈ తోటలో నాలుగో సంవత్సరం గెలాల కోతలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రస్తుత కోతలో సుమారు 1.5 టన్నుల దిగుబడి వస్తుందని రైతు తెలిపారు.ఈ సందర్భంగా హార్టికల్చర్ డివిజన్ అధికారి ఎ. జ్యోతి మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు చేయదలచిన రైతులు ఎకరానికి 57 మొక్కలు నాటుకోవాలని తెలిపారు. ఒక్కో మొక్క ధర రూ. 20/ కాగా, ఎకరానికి రూ.1,140/ మొత్తాన్ని డీడీ ద్వారా చెల్లించి, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఫోటో సమర్పించి ఆయిల్‌పామ్ మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు.నాలుగో సంవత్సరం దాటిన ఆయిల్‌పామ్ తోటలకు వేసవిలోనే కాకుండా, పంట అవసరాన్ని బట్టి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ప్రతిరోజూ 4-5 గంటల పాటు నీటిని తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అదేవిధంగా సరైన ఎరువుల యాజమాన్యాన్ని పాటించడం ద్వారా మంచి దిగుబడిని పొందవచ్చని సూచించారు.నాలుగో సంవత్సరం తర్వాత ప్రతి మొక్కకు సంవత్సరానికి నాలుగు దఫాలుగా ఎరువులు వేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం మొక్కకు యూరియా 2,600 గ్రాములు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 3,700 గ్రాములు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 3,000 గ్రాములు చొప్పున అందించాలని సూచించారు. ఎరువులను మొక్కకు సుమారు 3 మీటర్ల దూరంలో వేయాలని తెలిపారు.డ్రిప్ ద్వారా ఫర్టిగేషన్ చేస్తున్న రైతులు సంవత్సరానికి 12 దఫాలుగా, అంటే ప్రతి నెలా, డ్రిప్ ద్వారా మొక్కకు యూరియా 5 కిలోలు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 5 కిలోలు, డి ఏ పి,3 కిలోలు అందించాలని తెలిపారు. అదేవిధంగా సంవత్సరానికి ఒకసారి మొక్కకు మెగ్నీషియం 500 గ్రాములు, బోరాక్స్ 100 గ్రాములు అందించాలని సూచించారు.ప్రతి సంవత్సరం మొక్కకు పశువుల ఎరువు 50-100 కిలోలు, వేపపిండి 5 కిలోలు వేయడం ద్వారా మొక్కల పెరుగుదల మెరుగుపడి, పెద్ద పరిమాణంలో గెలాలు ఏర్పడి అధిక దిగుబడి పొందేందుకు అవకాశం ఉంటుందని హార్టికల్చర్ అధికారి ఎ. జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ పాల్గొన్నారు

నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారని మద్దికుంట గ్రామ సర్పంచ్, మం డల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ అన్నారు. మంగళవారం మానకొండూరు మండలంలోని మద్దికుంట గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయం నుండి ఐకెపి కొనుగోలు కేంద్రం వరకు నూతనంగా 4 విద్యుత్ స్తంభాలు, మినీ ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీధర్ గౌడ్ పాల్గొని మినీ ట్రాన్స్ పార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరాల కోసం, వ్యవసాయం కోసం నాణ్యమైన విద్యుత్తును అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రజల, రైతుల సంక్షేమం కోసం ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిల్ల శ్రీధర్, మండల విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కవిత, లైన్ ఇన్స్పెక్టర్ బాలరాజ్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థుల రక్షణ కోసమే షీ టీమ్

సదస్సులుసైబర్ క్రైమ్స్, డ్రగ్స్‌పై చైతన్యం

ఆపదలో ఉంటే 100కి, టి సేఫ్ యాప్‌కు సమాచారం ఇవ్వాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మహిళలు, పిల్లల రక్షణతో పాటు సైబర్ నేరాలు, డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెద్దపల్లి షీ టీమ్ ముందుకెళ్తోందని ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య తెలిపారు. గోదావరిఖని అశోక్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ స్కూళ్లో మంగళవారం షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక చైతన్య సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సులో ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ.. స్కూల్ స్థాయి నుంచే పిల్లలు మంచి, చెడు స్పర్శలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా తేడాగా అనిపిస్తే ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులకు చెప్పాలన్నారు.సోషల్ మీడియా వాడేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సైబర్ కేటుగాళ్ల బుట్టలో పడొద్దని హెచ్చరించారు. సమస్యలు ఎదురైతే 100/112కి గానీ, షీ టీమ్ నంబర్ 6303923700కి గానీ సమాచారం ఇవ్వచ్చని చెప్పారు. మహిళలు సురక్షిత ప్రయాణం కోసం టి సేఫ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లేష్, ఉపాధ్యాయులు, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



మంథని వార్త



యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ యాదవ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరగగా అధ్యక్షునిగా కనవేన ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మేకల రవి యాదవ్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షులు మేకల రామచందర్ యాదవ్, మెరుగు ఐలయ్యా యాదవ్, సందవేన కుమార్ యాదవ్, గొర్రె కొమురయ్య యాదవ్, మేకల బక్కయ్య యాదవ్, ఉడుత నారాయణ యాదవ్, కనవేన సదానందం యాదవ్, కోదారి సదయ్యా యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మండల శ్రీనివాస్ యాదవ్, జక్కుల రవికుమార్ యాదవ్, జక్కుల శివకుమార్ యాదవ్, ఎలుక కుమార్ యాదవ్, గెల్లు శేఖర్ యాదవ్, మేకల ఓదెలు యాదవ్, జక్కుల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వొడితల ప్రణవ్..

మండలంలోని 12 గ్రామాల్లో, 11 లక్షల విలువ చేసే

చెక్కుల పంపిణీ

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త :



హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాన్ని అందజేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, సైదాబాద్, కోరపల్లి, విలాసాగర్, నగురం, వావిలాల, తనుగుల, గంద్రపల్లి, శాయంపేట, మడిపల్లి గ్రామాల్లో 11 లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను 34 మంది లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నేత ప్రణవ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆత్మీయంగా పలకరించి, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి ప్రణవ్ మాకు అండగా ఉండి కష్టకాలంలో మమ్ములను ఆదుకున్నారని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇంటి, ఇంటికి వెళ్లి చెక్కులు ఇస్తున్నప్పుడు వారి కష్టాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలను ఆదుకుంటామని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు వీరమనేని పరశురామ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి, పుల్లూరి సదానందం పలువురు పాల్గొన్నారు.

చేయూతకు దరఖాస్తులు.. వృద్ధులకు నిరాశ

-బీడీ కార్మికులకూ దక్కని అవకాశం

గొల్లపల్లి, ఆగస్టు 11 (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్లను ఈ నెల 15వ తేదీ నుంచి మంజూరు చేయనున్న నేపథ్యంలో మండలంలోని గ్రామ పంచాయతీల్లో అర్హులైన వారి నుంచి మంగళవారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత కలిగిన వారు అవసరమైన ధ్రువపత్రాలను జతచేసి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన చేయూత పింఛన్ల దరఖాస్తు ప్రక్రియలో వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, డయాలసిస్ రోగులకు అవకాశం కల్పించారు. మొదటి రోజు మండల వ్యాప్తంగా 39 దరఖాస్తులు ఆన్‌లైన్ చేశారు. వీటిలో వితంతువుల నుంచి 28, దివ్యాంగుల నుంచి ఒకటి, చేనేత కార్మికుల నుంచి ఎనిమిది, గీత కార్మికుల నుంచి రెండు దరఖాస్తులు ఆన్లైన్ చేసినట్టు అధికారులు తెలిపారు.అయితే వృద్ధాప్య, బీడీ కార్మికుల పింఛన్లకు ప్రస్తుతం



దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో ఆయా వర్గాల వారు నిరాశకు గురవుతున్నారు. వయసు పైబడిన తమకు పింఛన్ ఎంతో ఆసరాగా ఉంటుందని వృద్ధులు పేర్కొంటున్నారు. అదే విధంగా బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు కూడా పింఛన్ ఆర్థిక భరోసాగా నిలుస్తుందని వారు అంటున్నారు.ప్రభుత్వం వృద్ధాప్య, బీడీ కార్మికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఆయా వర్గాలకు కూడా దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సంత్ నిరంకర్ మిషన్
వసతి గృహానికి శంకుస్థాపన

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి పట్టణంలోని సంత్ నిరంకర్ బాబా మండల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన వసతి గృహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ నిరంకర్ బాబా బోధనలు మానవత్వం, ప్రేమ, సేవాభావాన్ని పెంపొందిస్తు న్నాయని అన్నారు. వసతి గృహం భక్తులకు ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ రాజేష్,మున్సిపల్ కౌన్సిలర్లు, సంత్ నిరంకార్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేయూత
పెన్షన్ అందించడమే లక్ష్యం

ధర్మపురి,ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ కోసం ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్ సహాయ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు, డయాలసిస్, ఫైలేరియా బాధితులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇట్టి సహాయ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ స్థలాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు, మున్సి పల్ కమిషనర్ శ్రీనివాస్ , కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల
సమస్యలు పరిష్కరించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18, 19 తేదీల్లో ఎంపీడీవో కార్యాలయాల వద్ద చేపట్టే దీక్షలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన చెల్పూర్ గ్రామ పంచాయతీ వద్ద కార్మికులతో కలిసి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ ఆదేశాలను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి నిధులు విడుదల చేసినా.. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల ఒత్తిళ్లకు తలొగ్గి నెలంతా కష్టపడే కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇందుకు నిదర్శనంగా చెల్పూరు గ్రామ పంచాయతీలోనే రెండు నెలల జీతాలు బకాయి ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, వేతనాలను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలన్నారు. కార్మికులకు ప్రభుత్వమే రూ. 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఆగస్టు 18, 19 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎంపీడీవో కార్యాలయాల ఎదుట దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఈ దీక్షల్లో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శనిగరపు కొమురయ్య, నగునూరు మనక్క, అంతడుపుల సరోజన, నిజానపురి సంపత్, సమ్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట వరుణ్ మోటార్స్‌లో
కొత్త కారు ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట/ హుజురాబాద్ ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలోని వరుణ్ మోటార్స్ పై. లిమిటెడ్ లో కొత్త బ్రీజా కారు మంగళవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనునిత్యం ఏ చిన్న పనికైనా వస్తూ, వెళ్తుంటారు అలాంటి జమ్మికుంటలో జిల్లా స్థాయి పట్టణాలకు దీటుగా ఇలాంటి షోరూమ్స్ మన జమ్మికుంట పట్టణంలో ప్రారంభించడం వల్ల కొందరికి ఈ షోరూం ఉపాధి కల్పిస్తూ మన పట్టణం అభివృద్ధి పథంలో ఉన్నట్టు, ఇలాంటి షోరూమ్స్ వల్ల చుట్టుపక్కల గ్రామాల వారికి, పట్టణవాసులకు జిల్లా స్థాయి పట్టణాలకు వెళ్లకుండా మన జమ్మికుంటలోనే అన్ని సదుపాయాలు ఉన్నట్టుగా దూర ప్రాంతాలకు వెళ్లకుండా మనకు అన్నీ ఇక్కడే లభిస్తున్నాయి కాబట్టి అవసరం ఉన్నవారు మన జమ్మికుంట లోని వరుణ్ మోటార్స్ యందు కొత్తగా ప్రారంభించిన అన్ని సదుపాయాలతో కూడిన బ్రీజా కారును కొనుగోలు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఫిరోజ్, కొలుగురి సురేష్, మాచర్ల రాజు, యాట్ల అశోక్, ఎగిత అశోక్ షోరూమ్ మేనేజర్ అశోక్ లతో పాటు షోరూం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

సస్యరక్షణ చర్యలు పాటించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



వాతావరణ మార్పుల నేపథ్యంలో వివిధ పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జగిత్యాల కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ సూచించారు. మంగళవారం ఆరవెల్లి, పెగడపల్లి, బతికపల్లి గ్రామాల్లో వరి, పత్తి, పసుపు, కంది, మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటల్లో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్‌పామ్, కూరగాయలను సాగు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు అశ్విని, సరోజినితోపాటు రైతులు పాల్గొన్నారు.

II కేవీ సర్యూట్ బ్రేకర్ ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 11 కేవీ ఏడుమోట్లపల్లి సర్యూట్ బ్రేకర్‌ను జగిత్యాల జిల్లా ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ భోంకూరి సుదర్శనం, డివిజనల్ ఇంజినీర్ కొత్తూరి గంగారాం మంగళవారం ప్రారంభించారు. అనంతరం పెగడపల్లి సెక్షన్ విద్యుత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఏఈడీ పి. వరుణ్‌కుమార్, ఏఈలు కె. చంద్రశేఖర్, మధు, సబ్ ఇంజినీర్ అజయ్, లైన్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్, ఎస్ఎల్ఐ రవీందర్‌రెడ్డి, ఎల్ఎం శేఖర్‌రెడ్డి, ఏఎల్ఎంలు మునిరాజ్, వెంకటేశం, రాజేందర్, ఆనందం, అనుమాండ్, విద్యుత్ సిబ్బంది పరశురాంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్ అంబేద్కర్ యువజన
సంఘం కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:

లింగాపూర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తడగొండ రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా బొల్లారం మల్లేష్, తడగొండ సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా ఈరెల్లి నరేష్, కోశాధికారిగా సురేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలె అంజయ్య, నాయకులు ఆత్మకూరి చందు, శ్రీరామ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కాంగ్రెస్ నాయకుడు పూసాల తిరుపతి అభినందించారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

■ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు చేపడతామని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య,భోజనం అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని వేంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మోలిక వసతులు, తాగునీరు,పారిశుధ్యం, తరగతి గదుల పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడి.. వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని,భోజనం నాణ్యత,పరిశుభ్రత,వంట సామగ్రి తదితర అంశాలను పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని,విద్యార్థులకు



నాణ్యమైన,రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల భవిష్యత్తుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ,ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నల్ల తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో
అడ్డుకుంటున్న ఆధిపత్య యూనియన్లు

●థర్డ్ ఫేస్‌లో యూనియన్లకు అతీతంగా కలెక్టర్లు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

●తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో ఆధిపత్య యూనియన్లు అడ్డుకుంటున్నాయని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ అన్నారు. దళిత, గిరిజన జర్నలిస్టులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని కేకన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన టి ఎస్ ఎస్ డబ్యూ జె ఎ తొలి జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత, గిరిజనులు అన్ని రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్ష, అణచివేత జర్నలిజం రంగంలోనూ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తారని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. అయితే దళిత, గిరిజన జర్నలిస్టులే సమస్యల్లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమన్నారు. రాష్ట్రం నుంచి జిల్లా, నియోజక వర్గం, మండల స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కట్కూరి మల్లేష్, ఆదిపురం గంగన్న పేర్కొన్నారు. దళిత, గిరిజన జర్నలిస్టులను అణచివేసే ప్రయత్నాలు జరిగితే సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రతి దళిత, గిరిజన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కల్పించాలిరాష్ట్రంలో పనిచేస్తున్న అర్హత కలిగిన దళిత, గిరిజన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు సాధించడమే టి ఎస్ ఎస్ డబ్యూ జె ఎ ప్రధాన లక్ష్యం అని అన్నారు. అంతేకాకుండా జర్నలిస్టు పిల్లలకు 100శాతం రాయితీ కల్పించాలని అన్నారు.గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారంలో ఉండి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇతర సంక్షేమ పథకాలు ఇవ్వడంలో విఫలమయ్యారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇళ్ల స్థలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు, ప్రభుత్వం సంక్షేమ పథకాలలో దళిత, గిరిజన జర్నలిస్టులకు మొదటి దఫా లోనే అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు.

హుజూరాబాద్ మున్సిపాలిటీలో భగ్గుమన్న కౌన్సిలర్లు...!

❖ చైర్ పర్సన్ ఒంటెద్దు పోకడలపై తీవ్ర ఆగ్రహం

❖పార్టీలకతీతంగా సమావేశం బహిష్కరణ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ల ఏకపక్ష, నిరంకుశ వైఖరిపై కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధి శూన్యం, పారిశుద్ధ్యం పడకేసినా పట్టించుకోని పాలకుల తీరును ఎండగడుతూ... కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు మూకుమ్మడిగా సభను బహిష్కరించి తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ... మమ్మల్ని రబ్బరు స్టాంపులనుకుంటారా...? పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య పనులపై కనీస ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కౌన్సిలర్ల అభిప్రాయాలను బుట్టదాఖలు చేస్తూ... కమిషనర్, చైర్ పర్సన్ ఇద్దరూ చీకటి గదిలో అజెండా ఖరారు చేయడంపై సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. గత సమావేశాల్లో చేసిన ఏ ఒక్క తీర్మాణమూ ఆచరణకు నోచుకోలేదని, పాలకవర్గ నిర్లక్ష్యం వల్లే హుజూరాబాద్‌లో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని దుయ్యబట్టారు. పట్టణంలో పేరుకుపోయిన సమస్యలపై కౌన్సిలర్లు సంధించిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పలేక, అధికారులు దాటవేసే ధోరణి ప్రదర్శించడం సభలో అగ్నికి ఆజ్యం పోసింది. అధికారుల తీరుపై సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

◗తీరు మార్చుకోకుంటే ఊరుకోం..!

ప్రజా సమస్యలను గాలికొదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోం అని కౌన్సిలర్లు ఘాటుగా హెచ్చరించారు. అందరినీ కలుపుకుపోయి, చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరించే ఉద్దేశం చైర్ పర్సన్‌కు లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ఏకపక్ష నిర్ణయాలకు స్వస్తి పలికి, పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.





బురద రోడ్డు..నాట్లు వేసి నిరసన

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



మండలంలోని మరిమడ్ల గ్రామంలో 1వ వార్డులో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు బురదమయం కావడంతో కాలనీవాసులు రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా కాలనీ రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రధానంగా ఇదే రోడ్డు వెంబడి రేషన్ షాపుకు వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవాల్సి ఉండగా నాన అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. కనీసం తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేపట్టడం లేదని కాలనీ వాసులు చెపుతున్నారు. సర్పంచ్, పాలకవర్గం, అధికారులు చొరవ చూపి రోడ్డు మర్మత్తులు నిర్వహించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

స్కేటింగ్ క్రీడాకారుడు
విశృత్‌ని అభినందించిన ఎమ్మెల్యే

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



హైదరాబాద్ హకీంపేట ఎయిర్ఫోర్స్ అకాడమీ కేంద్రీయ విద్యాలయంలో జరిగిన 55వ రీజనల్ స్కేటింగ్ పోటీలలో కరీంనగర్ కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న తాటి విశృత్ అండర్ 17 విభాగంలో వివిధ మూడు అంశాలలో గల స్కేటింగ్ పోటీలలో పాల్గొని 3 బంగారు పతకాలు సాధించినట్లు ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో పాండిచ్చేరి లో జరగబోయే 55వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే,గంగుల కమలాకర్ అభినందించారు.కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పంకజ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ వామన రావు, పీఈటి వివేక్ రునాల్ , స్కేటింగ్ కోచ్ గట్టు అనిల్ కుమార్ గౌడ్,హరి పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో
ప్రమాణ స్వీకారోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

స్థానిక శివవీధిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో కెప్టెన్లు, వైస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని, వాటి ద్వారానే పాఠశాలలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.పాఠశాలలోని లక్ష్య, ధ్రువ, సరస్, తేజస్ విభాగాలకు నిర్వహించిన ఎన్నికల ఫలితాల ఆధారంగా గెలుపొందిన ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు చేయూతనిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఈ ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలు, సమయపాలన పెరుగుతాయని ఆయన తెలిపారు. సమాజం, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





జర్నలిస్టు సంఘాల నిరసన ర్యాలీ

నెల్లిపాక పిఎసిఎస్ చైర్మన్ బేషరతు గా క్షమాపణ చెప్పాలి.
అక్రమ కేసులు ఉపసంహరించాలి.
పత్రికా స్వేచ్ఛను కాపాడాలి
ఐజెయు,టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా నాయకులు

అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు 11:

జర్నలిస్టులపై ఇచ్చిన అక్రమ ఫిర్యాదులని వెంటనే ఉపసంహరించుకోవాలని, వర్కింగ్ జర్నలిస్టులను బీఆర్ఎస్ కార్యకర్తలుగా పేర్కొంటూ, జర్నలిస్టులకు రాజకీయ రంగు పులుముతూ అనుచిత వ్యాఖ్యలను చేసిన నెల్లిపాక పీఏసీఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని జర్నలిస్టులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అశ్వాపురం మండల జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. హెవీ వాటర్ ప్లాంట్ గౌతమీనగర్ కాలనీ గేటు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అశ్వాపురం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ సూర్యప్రకాష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ వెలమ మరియు ఐజేయు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షులు పిండిగ వెంకట్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని, వార్తలను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులను రాజకీయ కార్యకర్తలుగా చిత్రీకరించడం సరికాదన్నారు. జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం, విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై కేసులు నమోదు చేయడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని అన్నారు. జర్నలిస్టులకు రాజకీయ రంగు పులుముతూ బీఆర్ఎస్ కార్యకర్తలుగా పేర్కొన్న వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని తుక్కాని మధుసూదన్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఇచ్చిన అక్రమ ఫిర్యాదులను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు,పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం అవసరమైతే ఐక్యంగా మరింత పెద్ద ఎత్తున





ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు మణుగూరు డిఎస్పి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిజూరినీ జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ములకలపల్లి గోపినాథ్, పర్స బోయిన రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ పుష్పగిరి, గిగేజూరి ిరిగే నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రెడ్డి మహేష్ కుమార్, వివిధ ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు కూరపాటి చలపతిరావు, కల్లూరి నరసింహారావు అశ్వాపురం మండలంలోని వివిధ ప్రెస్ క్లబ్ ల జర్నలిస్టులు మేడవరపు సుధీర్, లెనిన్ విజయ్ కుమార్, వెంకట్రావు, అర్జున్, నరేష్, నగేష్ ,కోటి నాగరాజు, సాంబి రెడ్డి ఏడుకొండలు, తూము సత్యం, తోట అశోక్, బండారి బలరాం, మెట్రో శీను, ఏకాంబరం, కె. వి. రెడ్డి, ఓం ప్రకాష్, బాబు, నాగరాజు, అన్న బోయిన సతీష్, గడకారి రామకృష్ణ, గంగరాజు, జూపల్లి కిరణ్, నయీం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డిని టచ్ చేస్తే మాడి మసైపోతావు

◗సీనియర్ నాయకులు

తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ప్రజా సమస్యల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తున్న హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై రాళ్ల దాడి చేస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆ పార్టీ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కమలాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సోమవారం జరిగిన మంత్రుల సభలో కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను, నెరవేర్చని ఎన్నికల హామీలను ప్రశ్నించినందుకు రాళ్లతో కొడతారా అని మండిపడ్డారు. దమ్ముంటే కౌశిక్ రెడ్డిని టచ్ చేసి చూడాలని, దాడికి యత్నిస్తే నియోజకవర్గ పొలిమేరల వరకు ఉరికించి, హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద బట్టలు విప్పి నడిబజార్లో డ్రాయర్ మీద నిలబెట్టి చెప్పులతో కొడతామని కాంగ్రెస్ నేతలను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. కౌశిక్ రెడ్డిని అడుగడుగునా అడ్డుకునే పోలీసులు, బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నేతలపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించిన ఆయన, వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వారు సింహం లాంటి కౌశిక్ రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందని, ఆయన ఒక పవర్ స్టేషన్ అని ఎద్దేవా చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే జరిగిందని స్పష్టం చేస్తూ, దాడులను ప్రేరేపించేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఊరుకునేది లేదని తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు తేల్చిచెప్పారు.

భార్యపై భర్త కత్తితో దాడి

-భార్య కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు

దుమ్ముగూడెం,ఆగస్టు 11 (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ నివసిస్తున్న తుర్రం మహేశ్వరి పై భర్త తుర్రం శివాజి తోట కత్తితో కాళ్లు చేతులపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. దీంతో ఆమె రెండు కాళ్ల చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మహేశ్వరిని తరలించారు. మంగళవారం ఉదయం డ్వాక్రా డబ్బులు చెల్లించేందుకు బాధితురాలు దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి బైరాగులపాడు గ్రామం వెళ్ళింది. ఈ



క్రమంలో మాటు వేసిన భర్త శివాజీ తనతో



తీసుకువచ్చిన తోటకత్తితో ఆమెపై దాడి చేశాడు. గత కొన్ని సంవత్సరాలుగా భార్య భర్తల మధ్య తగాదాలు నెలకొని ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి నిందితుడు శివాజీను అదుపులోకి తీసుకున్నారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్టేట్ బ్యాంక్ ఉన్నతాధికారిపై ఉద్యోగిని ఫిర్యాదు కేసు నమోదు

మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త

బ్యాంకులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగిని పట్ల ఉన్నతాధికారి తప్పుడు ధోరణితో మాట్లాడిన విషయమై మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఆలస్యంగా తెలిసిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మధిర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిరిపురం బ్రాంచ్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగిని విధి నిర్వహణలో భాగంగా జరిగిన జూమ్ మీటింగ్ కార్యకలాపాలలో తన పట్ల జరిగిన అలసత్వంపై బ్యాంకు ఉన్నతాధికారిగా ఉన్న శ్రీనివాసరావు తో ఫోన్లో వివరణ ఇచ్చే క్రమంలో ఆయన తన పట్ల అనుచితంగా తన వ్యక్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన విషయమై ఆవేదనకు గురైన సదరు ఉద్యోగిని సోమవారం మధిర పట్టణ పోలీస్ లకు సంఘటనపై ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. బ్యాంకు ఉన్నతాధికారి పై ఒక ఉద్యోగిని ఫిర్యాదు చేయడంతో ఏ అంశం బ్యాంకు ఉద్యోగుల లో చర్చనియాంశంగా మారింది.

ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ 40వ రోజు ఆందోళన

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఏహెచ్‌పీ (యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్), సీహెచ్‌పీ (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) విభాగాలను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈజేఏసీ) ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లో మంగళవారం 40వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రైవేటీకరణ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, జేఏసీ నాయకులు డి. ఉమామహేశ్వరరావు, బ్రహ్మజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, తిరుపతి, అఖిల్,



మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, చంద్రకళాధర్, ప్రకాష్, పావని, లక్ష్మి, రిజ్వానా, వాహిని తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి బిడ్డల చదువుకు చేతన చేయూత

పాల్వంచ, ఆగష్టు 11 ప్రభాతవార్త:

విద్యకు దూరం కాకుండా వలస ఆదివాసి గ్రామాల విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పాల్వంచ మండలం నర్సంపేట మండల పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కొంగర రామచంద్రరావు ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం రూప్లా నాయక్ అధ్యక్షతన జరిగింది. రాజీవ్ నగర్ వలస ఆదివాసి గ్రామం నుంచి నర్సంపేట పాఠశాలకు వచ్చి చదువుకుంటున్న 35మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి. శైలజ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. వలస ఆదివాసి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక



ఇబ్బందులను అధిగమించి విద్యను కొనసాగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు అన్నపూర్ణ, భద్రయ్య, సునీత, మడివి పండు తదితరులు పాల్గొన్నారు.